1
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
శుక్రవారం | సెప్టెంబర్ 08, 2023 | www.navatelangana.com

జూలకంటి పరామర్శ

నవతెలంగాణ-మిర్యాలగూడ



పట్టణంలోని శాంతినగర్ కి చెందిన మున్సిపల్ అధికారి పట్టాభి తల్లి లక్ష్మీకాంతమ్మ (70) మండలంలోని గూడూరు క్యాంపునకు చెందిన జ్వలి (100) అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి సందర్శించి కుటుంబసభ్యులను పరామర్శించారు. వారి మృతి పట్ల ప్రగాఢ సంతాపం ప్రకటించారు.ఆయన వెంట సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు,మండల కార్యదర్శి రవినాయక్, సీఐటీయూ నాయకులు ముత్యాల లక్ష్మీనారాయణ తదితరులు ఉన్నారు.

శ్రీకృష్ణ జన్మాష్టమి ఉత్సవాల్లో బాలునాయక్

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

కొండమల్లేపల్లి పట్టణంలో గురువారం యాదవసంఘం ఆధ్వర్యంలో శ్రీకృష్ణ జన్మాష్టమి ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన శ్రీకృష్ణుని ఊరేగింపు కార్యక్రమానికి దేవరకొండ మాజీ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ పూజకు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందూ ధర్మశాస్త్ర ప్రకారం యాదవులు, హిందువులు నిర్వహించే శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ప్రజలు భక్తిభావంతో ప్రశాంతంగా జరుపుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో సీతారామాంజనేయ స్వామి దేవాలయ కమిటీ చైర్మెన్ నాయిని మాధవరెడ్డి, వేమన్‌రెడ్డి, సిరాజ్‌ఖాన్ ,బోడ యాద య్య, బూడిద వెంకటయ్య, మల్లేష్, యాదగిరి, బోడ అశోక్ , గడ్డం శ్రీరా ములు, అందుగులముత్యాలు, ఆర్ సేవ, కృష్ణయ్య,కుమార్, సుధాకర్ పాల్గొన్నారు.

అమరవీరుల ఆశయ సాధన కోసం కృషి చేయాలి

- మాజీ శాసనసభ్యులు జూలకంటి రంగారెడ్డి

నవతెలంగాణ-మిర్యాలగూడ

అమరవీరుల ఆశయ సాధన కోసం కార్యకర్తలు కృషి చేయాలని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి పిలుపునిచ్చారు.మిర్యాలగూడ మండలం చిల్లాపురం గ్రామంలో కామ్రేడ్ కంచర్ల కోటిరెడ్డి రెండో వర్ధంతిసభను గురువారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడారు. కంచర్ల కోటిరెడ్డి చనిపోయేంతవరకు పార్టీ నిర్మాణం కోసం ఈ ప్రాంతంలో పనిచేశారన్నారు. పేదవారికి కూడు, గూడు, నీడ కోసం జరిగే ప్రజా ఉద్యమంలో ఎంతో చురుకుగా పాల్గొని ప్రజాఉద్యమాలను బలోపేతం చేశారన్నారు.ఈ ప్రాంతంలో పార్టీ బలోపేతం కోసం ఎంతో శ్రమించారన్నారు.ఆయన ఆశయ సాధన కోసం కృషి చేయాలన్నారు.కేంద్రంలో మోడీ ప్రభుత్వం మత విధానాలను అవలంబిస్తున్నారన్నారు.రాష్ట్రంలో కేసీఆర్ ప్రజావ్యతిరేక విధానాలకు ఆజ్యం పోస్తున్నారని విమర్శించారు.ప్రభుత్వ పథకాలలో రాజకీయ జోక్యాన్ని వివరించాలన్నారు. పథకాలు పేదలకు అందించేందుకు ప్రభుత్వాలు పాటుపడాలన్నారు.అనర్హులకు సంక్షేమపథకాలు అందుతున్నా అధికారులు ప్రేక్షకపాత్ర పోషిస్తున్నారని విమర్శించారు.తక్షణమే ప్రభుత్వ పథకాలలో రాజకీయ జోక్యం నివారించకుంటే ప్రజా ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి రవినాయక్,సీనియర్ నాయకులు నంద్యాల కృపాకర్‌రెడ్డి, నంద్యాల వేణుధర్‌రెడ్డి, సభ్యులు శ్రీనివాసరెడ్డి, బాబునాయక్, నాగేశ్వరరావు, నాయకులు ఆశీర్వాదం, సర్పంచ్ వేణు తదితరులు పాల్గొన్నారు





రావి నారాయణరెడ్డి 33వ వర్ధంతి

నవతెలంగాణ-దేవరకొండ

తెలంగాణ సాయుధ పోరాటయోధుడు,మాజీ ఎంపీ అమరజీవి రావి నారాయణరెడ్డి 33వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. గురువారం స్థానిక పల్లాపర్వత్‌రెడ్డి భవన్ సీపీఐ కార్యాలయంలో జరిగిన వర్ధంతికి హాజరై సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పల్లా నర్సింహారెడ్డి నారాయణరెడ్డి చిత్రపటానికి పులమాలవేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు తూంబుచ్చిరెడ్డి,ఉప్పునూతల వెంకటయ్య, నూనెరామస్వామి,వలమల్ల ఆంజనేయులు, రంగారెడ్డి, జూలూరివెంకట్రాములు,సర్పంచ్ కిన్నెర యాదయ్య,నూనె వెంకటేశ్వర్లు,మోగిల్ల వెంగలయ్య, నీలా వెంకటయ్య,అలమోని మల్లయ్య, పగిల్లా బుచ్చయ్య,లింగంపల్లి వెంకటయ్య,కందుకూరిశ్రీను,లింగంపల్లి గిరి,పల్లాప్రవీణ్‌రెడ్డి, కావాలి బల్‌రాం తదితరులు పాల్గొన్నారు.



కంఠమహేశ్వర ఆలయానికి రూ.25 వేల విరాళం అందజేత

నవతెలంగాణ- మునుగోడు

మునుగోడు పట్టణ గౌడ కులస్తుల కంఠమహేశ్వర ఆలయ అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మునుగోడు వాస్తవ్యులు పున్నకైలాస నేత ఆలయ అభివృద్ధి గురువారం మండల కేంద్రంలో తన క్యాంప్ కార్యాలయంలో గౌడ సోదరులకు 25,000(ఇరవై ఐదు వేల రూపాయల) విరాళాలను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న,గౌతు లచ్చన్న , దర్మబిక్షం లాంటి యోధులు కల్గిన సామాజిక వర్గాన్ని నేడు ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని తెలిపారు .భవిష్యత్ లో కూడా తన వంతు సహాయ సహకారాలు అందజేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నేతలు బొడ్డు చంద్రమౌళి , పాలకురి మరయ్య, అంజయ్య మాధగోని శ్రీధర్, కాటం వెంకన్న,పాలకూరి వెంకన్న,ఐతగోనీ విజయ్,వేములవెంకన్న, సీనియర్ కాంగ్రెస్ నాయకులూ మేకల మల్లయ్య , బొల్లం వెంకన్న,మల్లేష్, ఆరేళ్ల సైదులు,నాగార్జున ,ప్రసాద్ ,చింటు తదితరులు పాల్గొన్నారు.

బోర్డర్ చెక్‌పోస్ట్‌లపై పోలీసుల డేగకన్ను

నవతెలంగాణ.- నార్కట్‌పల్లి

రానున్న 2023 అసెంబ్లీ ఎన్నికల కు సంబంధించిఅంతర్ జిల్లా నియోజకవర్గస్థాయి బోర్డర్ చెక్ పోస్ట్ ల పై పోలీసుల డేగా కన్ను ఉంటుందని అంతర్ జిల్లా నియోజకవర్గస్థాయి పోలీస్ నోడల్అధికారులు నల్గొండ డి.ఎస్.పి శ్రీధర్ రెడ్డి , చౌటుప్పల్ ఏసీపి మోగులయ్య , సూర్యాపేట డి.ఎస్.పి నాగభూషణం పేర్కొన్నారు. గురువారం సాయంత్రం స్థానిక హెూటల్ వివేరా లోఅంతర్ జిల్లా నియోజకవర్గస్థాయి పోలీస్ నోడల్అధికారులు ఆఫీసర్ ల అధ్యక్షతన అన్ని బోర్డర్ పోలీస్ స్టేషన్ ల సంబంధిత పోలీస్ అధికారులతో నార్కట్ పల్లి లో సమావేశం నిర్వహించారు ఇట్టి సమావేశంలో ఎలక్షన్స్ కు సంబంధించిన నియోజక వర్గాల కు, నియోజక వర్గాల కు మధ్య బోర్డర్ చెక్ పోస్ట్ ల గురించి, నిషేధిత రవాణా పరిశీలన , అంతర్రాష్ట్ర ఆస్తులు, సంఘటనలు , ఎన్ బి డబ్ల్యు ఎస్ , పై చర్చించి ఆదేశాలు జారీ చేశారు. ఎలక్షన్ రోజుకు 48 గంటల ముందు నియోజక వర్గాల లో గల బయట వ్యక్తుల సమాచారం గురించి బోర్డర్ లలో వున్న అందరూ పోలీస్ అధికారులు ఎలక్షన్స్ నోడల్ ఆఫీసర్లు తెలియజేసుకోవాలని సూచించటం జరిగింది...ఇట్టి సమావేశంలో శాలి గౌరారం సర్కిల్ ఇన్స్పెక్టర్ రాఘవరావు ,నార్కట్ పల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ మహేష్ చండూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ , నాగారం సర్కిల్ ఇన్స్పెక్టర్ శివ శంకర్ చౌటుప్పల్ ఇన్స్పెక్టర్ దేవేందర్ , , నార్కట్ పల్లి,చిట్యాల, మునుగోడు చండూరు, శాలిగౌరారం, కేతేపల్లి, సూర్యాపేట రూరల్, తిరుమలగిరి, నాగారం, తుంగతుర్తి, అర్వపల్లి,మోత్కూరు,నారాయణపురం, రామన్నపేట, అడ్డగుడూరు పోలీస్ స్టేషన్ ల ఎస్సై లు పాల్గొన్నారు. .

అధికధరలతో సామాన్యుల నడ్డి విరుస్తున్న ప్రభుత్వాలు



- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల

నవతెలంగాణ -నకిరేకల్

అధిక ధరల పెరుగుదలతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సామాన్యుల నడ్డి విరుస్తున్నాయని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల పేర్కొన్నారు. గురువారం నకిరేకల్ పట్టణంలో ఆ పార్టీఆధ్వర్యంలో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నో హామీలతో అధికారులకు వచ్చినా మోడీ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయలేక పోయారని విమర్శించారు. నిత్యావసరాల ధరలను అరికట్టకపోవడంతో సామాన్యుల జీవనం అతలాకుతలమవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధి చట్టాలను నిర్వీర్యం చేసి కూలీల కడుపు కొడుతుందన్నారు కార్మిక వ్యతిరేక చట్టలతో వారిని రోడ్డున పడేసిందన్నారు. రైతుల మద్దతు ధరను తుంగలో తొక్కిందన్నారు. ఈ తొమ్మిదేళ్ల పాలనలో అన్ని వర్గాల ప్రజలను ఇబ్బందులు గురి చేసిందని పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం గృహలక్ష్మి పథకాన్ని అర్హులైన పేదలందరికీ వర్తింప చేయాలని, రేషన్ కార్డులు ఇవ్వాలని, రైతులకు రుణమాఫీని వడ్డీతో సహా మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల, పట్టణ కార్యదర్శులు రాచకొండ వెంకట్ గౌడ్, ఒంటెపాక వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీపీ మర్రి వెంకటయ్య, ఒంటెపాక కృష్ణ, కొప్పుల అంజయ్య, బహు రోజు ఇందిర, గింజల లక్ష్మి, జిల్లా శ్రీరాములు, షాబాద్ బిక్షం రెడ్డి, ఒంటె పాక నాగార్జున, గంధమల్ల బాలస్వామి, బచ్చుపల్లి లక్ష్మణరావు, అంతటి వెంకటయ్య, దోరేపల్లి లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

నల్గొండ కలెక్టరేట్: ధరల అదుపులో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు పాలడుగు ప్రభావతి విమర్శించారు. గురువారం కనగల్ మండలకేంద్రంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి నిత్యావసర వస్తువుల ధరలు, గ్యాస్, పెట్రోలు, డీజిల్ ధరలు సామాన్య ప్రజలకు అందుబాటులో లేకుండా పెరిగాయని అన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు పెరగడంతో సామాన్య ప్రజలు అర్థాకలితో జీవిస్తున్నారని మహిళలు రక్తహీనతకు గురి అవుతున్నారని అన్నారు. దేశ సంపదను పెట్టుబడిదారులకు కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతున్నారని ఆవేదన వ్యక్తం



చేశారు. నిరుద్యోగం పెరిగిపోయిందని ఆత్మహత్యలకు పాల్పడుతున్నారన్నారు. కార్మికుల వేతనాల్లో కోత విధిస్తున్నారని, కార్మికులను నిర్బంధంగా ఉద్యోగ ఉపాధి నుండి తొలగిస్తున్నారని అన్నారు. ఉపాధి హామీ పనులకు అధిక నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి కందుల సైదులు, మండల కమిటీ సభ్యులు ఎండి. అక్రమ్, గుణాల పూరి మారయ్య, ఎండి. సుల్తానా, అంజిబాబు, పాలకూరి సైదమ్మ, వేముల సాయమ్మ లక్ష్మమ్మ మల్లమ్మ, జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలుఅనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై



సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు నన్నూరి వెంకటరమణారెడ్డి అన్నారు. గురువారం తిప్పర్తి మండల కేంద్రంలో కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెరుగుతున్న నిత్యావసర సరుకుల ధరలు అరికట్టడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. పెట్రోల్,డీజిల్, వంట గ్యాస్ ధరలనువిపరీతంగా పెంచేసిన నరేంద్ర మోడీ ప్రభుత్వం సబ్కా సాత్, సబ్కా వికాస్ అనే నినాదంతో దేశాన్ని సర్వనాశనం చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పెరుగుతున్న నిత్యవసర ధరలను నియంత్రించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కమిటీ సభ్యులు భీమగాని గణేష్, గండమళ్ళ రాములు, అకిటి లింగయ్య, పోకల శశిధర్, జంజిరాల ఉమా, మంత్రాల మంగమ్మ, నకిరేకంటి మాదుసూదన్, మైల సైదులు, శరత్ కుమార్, కాసాని సత్తయ్య, కంచర్ల జానయ్య, దోంగరి నవీన్, కన్నెబోయిన లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

చిట్యాల : నిత్యావసర వస్తువుల ధరలు పెరుగటం వల్ల పేద, మధ్య తరగతి ప్రజల కుటుంబ పరిస్థితులు అనేక ఇబ్బందులకు గురి అవుతున్నాయని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ ఆవేదన వ్యక్తం చేశారు.చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామంలో గురువారం ఆ పార్టీ ఆధ్వర్యంలో నల్లజెండాలతో నిరసన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న నగేష్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టడం కోసమే ఈ నెల 1నుండి 10తేది వరకు అన్ని మండల, గ్రామాలలో నిరసన కార్యక్రమాలు



చేపట్టినట్లు తెలిపారు.ప్రజలపై పన్నుల భారాన్ని మోపడానికి పోటీ పడుతున్న పాలక వర్గాలకు రాబోయే ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని కోరారు.అనంతరం కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనంచేశారు.ఈ కార్యక్రమంలో చిట్యాల మాజీ జెడ్పీటీసీ పామనుగుల్ల అచ్చాలు, ఆ పార్టీ మండల నాయకులు ఐతరాజు నర్సింహ, గ్రామ శాఖ కార్యదర్శి బెలిజ మల్లయ్య, నాయకులు రూపని రాములు,కురుపటి లింగయ్య, వావిళ్ళ మహేష్,జనపాల నర్సమ్మ,మర్రి సులోచన,వస్కుల మారమ్మ తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వం కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి

- 11 నుండి అంగన్వాడీ ఉద్యోగుల నిరవధిక సమ్మె

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

వివిధ రంగాల కార్మికులు పోరాటాలు చేసిన సందర్భంలో ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలను అమలు చేయాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం దొడ్డి కొమరయ్య భవన్లో సీఐటీయూ నల్లగొండ జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడి, ఆశ మధ్యాహ్నం భోజనం, గ్రామపంచాయతీ, స్కూల్ స్వీపర్లు, రెండవ ఏఎన్ఎం లు సమ్మెలు చేసిన సందర్భంలో ప్రభుత్వం వారి సమస్యలు పరిష్కరిస్తామని హామీలు ఇచ్చి అమలు చేయడం లేదని ఆరోపించారు. సెప్టెంబర్ 11 నుండి అంగన్వాడీ ఉద్యోగులు చేపడుతున్న సమ్మెకు, సెప్టెంబర్ 13న ఆశా వర్కర్లు చలో హైదరాబాద్ కార్యక్రమానికి సిఐటియు సంపూర్ణ మద్దతు తెలియ చేస్తుందన్నారు. కాంట్రాక్ట్ అవుట్‌సోర్సింగ్ విధానాన్ని రద్దు చేస్తామని ప్రకటించిన ముఖ్యమంత్రి మరింత ప్రోత్సహించే విధంగా చర్యలు చేపడుతున్నారని ఆరోపించారు. వైద్య ఆరోగ్య రంగంలో 2వ ఏఎన్ఎం ఉద్యోగులు, 104 ఉద్యోగులు, ఆశా వర్కర్లు ఆందోళన చేస్తుంటే ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదన్నారు. రాష్ట్రంలో అతి తక్కువ వేతనాలను 1623 రూపాయలతో పనిచేస్తున్న స్కూల్ స్వీపర్లను పర్మినెంట్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సీఐటీయూ జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు డబ్బికారు మల్లేష్, ఎండి. సలీం, అవుత సైదయ్య సహాయ కార్యదర్శులు దండేపల్లి సత్తయ్య, నల్ల వెంకటయ్య, ఏర్పుల యాదయ్య, జిల్లా కమిటీ సభ్యులు తిరుపతి, రామ్మూర్తి, రండి శ్రీనివాస్, దయానంద్, పోలే సత్యనారాయణ, పార్వతి, నాగమణి, విజయలక్ష్మి ప్రమీల, భూలక్ష్మి, వరికుప్పల, ముత్యాలు, ధనుంజయ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేసేందుకు ప్రభుత్వం ఆలోచన చేస్తుంది



- ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి

నవతెలంగాణ-నల్గొండకలెక్టరేట్

అవుట్‌సోర్సింగ్ వ్యవస్థలో పనిచేస్తున్న ఉద్యోగులందరూ కష్టపడుతూ ప్రజలకు అనునిత్యం సేవలందిస్తూ ప్రభుత్వానికి వెన్నుదన్నుగా ఉన్నారు. వారికి మంచి జరిగే విధంగా అవుట్‌సోర్సింగ్ఉద్యోగాలు అందరినీ నియమిత కాలంలో పర్మినెంట్ ఉద్యోగులుగా చేసే పూర్తి అవకాశాలను ప్రభుత్వం ఆలోచిస్తుందని అందుకుగాను తన నుండి పూర్తి సహాయ సౌకర్యాలు ఉంటాయని ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి అన్నారు. నల్గొండ జిల్లా అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల సర్వసభ్య సమావేశం గురువారం టీఎన్జీఓఎస్ భవన్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో నల్లగొండ మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, నల్గొండ జిల్లా ఔట్సోర్సింగ్ ఉద్యోగుల నాయకులు జి. లింగయ్య, వై. శేఖర్ రెడ్డి, టిఎన్జీవోస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎం. శ్రవణ్ కుమార్, కార్యదర్శి కంచనపల్లి కిరణ్ కుమార్,కోశాధికారి మేడి జయరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నాగిళ్ల మురళి, జిల్లా ఉపాధ్యక్షులు జే. శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సంప్రదాయానికి ప్రతీక పండుగలు

- రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్యయాదవ్

నవతెలంగాణ-మిర్యాలగూడ



సంప్రదాయానికి ప్రతీక పండుగలని రాజ్యసభసభ్యులు బడుగుల లింగయ్యయాదవ్ అన్నారు.గురువారం మిర్యాలగూడ యాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల్లో పాల్గొని మాట్లాడారు. యాదవ సంస్కృతి సంప్రదాయలను భవిష్యత్ తరాలకు అందించాలని కోరారు. కృష్ణాష్టమి సందర్భంగా జరిపే ఉట్లు కొట్టే వేడుకలో కుండ చీకటికి ప్రతీక అయితే అందులో వేసే నెయ్యి వెన్న, పాలు, పెరుగు వెలుగు జ్ఞానానికి ప్రతీక పేర్కొన్నారు. కార్యక్రమంలో మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు, నాగార్జునసాగర్ ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్ యాదవ్, గొర్రెలు మేకల పెంపకందారుల సమాఖ్య రాష్ట్ర చైర్మెన్ దూదిమెట్ల బాలరాజు యాదవ్, యువమోర్చా జాతీయ నాయకులు కొంపల్లి శ్రీనివాస్‌యాదవ్, యాదవ సంఘం జిల్లా అధ్యక్షులు మేకలయాదన్నయాదవ్, పట్టణ యాదవ సంఘం అధ్యక్ష కార్యదర్శులు కట్టెబోయిన శ్రీనివాస్ యాదవ్, పిన్ని బోయిన శ్రీనివాస్ యాదవ్, సర్నాల వెంకయ్య, గుడిపాటి కోటయ్య యాదవ్, బిక్షం, మహేష్, జంగా లక్ష్మణ్, పొదిల వెంకన్న, డాక్టర్ రమాదేవి వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

పేదలకు అండగా బీఆర్‌ఎస్ ప్రభుత్వం



దేవరకొండ: పేద ప్రజలకు బీఆర్‌ఎస్ ప్రభుత్వం అండగా ఉంటుందని దేవరకొండ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పిఏపల్లి మండలానికి చెందిన 57మందికి రూ.57లక్షలు,చందంపేట మండలానికి చెందిన 5మందికి రూ.5లక్షలు కళ్యాణ లక్ష్మీ చెక్కులను,చీరలను లబ్దిదారులకు ఎమ్మెల్యే పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ పథకాలు దేశానికి ఆదర్శమన్నారు..కళ్యాణ లక్ష్మీ పేదలకు వరం అని , సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ వంగల ప్రతాప్‌రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ వెల్లుగురి వల్లపురెడ్డి, తహసీల్దార్ శ్రీనివాసరావు,అర్వపల్లి నర్సింహ, రమావత్ చందు,గుండాల శ్రీనివాస్ యాదవ్, శ్రీను,స్వామి,కిషన్,రవి, తదితరులు పాల్గొన్నారు.

చెరువును తలపిస్తున్న రోడ్లు



నవతెలంగాణ- చండూర్

మండలంలోని శిరిర్ద పల్లి గ్రామంలో ప్రధాన రహదారి వర్షపు నీటికి మోఖాలు లోతు పెద్ద పెద్ద గుంటలుగా ఏర్పడి చెరువును తలపిస్తుంది. కొద్దిపాటి వర్షానికి కూడా గుంతలలో నీరు చేరుతుంది. దీంతో ఆ నీరు వారాల తరబడి అలానే ఉండిపోయి మురుగునీరుగా చేరుతుంది. దీనిపై ఈగలు దోమలు కుక్కలు సైరవి హారం చేస్తున్నాయి. అసలు వర్షాకాలం కావడంతో సీజన్ వ్యాధులు ప్రబల్లలే అవకాశం ఉందని గ్రామస్తులు ఆపోతున్నారు.గ్రామస్తులు ఆ మురుగునీరు నీళ్ల నుంచి వెళ్లాల్సి ఉంది. ముఖ్యంగా స్కూల్ విద్యార్థులు స్కూల్ బస్సులు గుంతల రోడ్డుపై వెళ్లాలంటే జంకుతున్నారు. కొందరు గొంతులో పడి గాయాలు అయిన సంఘటనలు ఉన్నాయి.చీకట్లో ఆ దారి గుండా వెళ్లాలంటే ఎక్కడ కింద పడిపోతాము అన్నట్లు గా భయం ఆందోళనకు గురవుతున్నారు.అధికారులకు, ప్రజాప్రతినిధులకు చెప్పిన పట్టించుకోవడంలేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మునుగోడు ఉప ఎన్నికల్లో ఎమ్మెల్యేలు మంత్రులు రోడ్డును వేయిస్తామని మాట ఇచ్చారు. కానీ రోడ్డు వెయ్యడంలో మాట మార్చారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తక్షణమే రోడ్డు మరమ్మత్తులు,పనులు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

గుంతలు గుంతలుగా రోడ్డు

గంట మహేష్ స్థానికుడు...



మా గ్రామంలో రోడ్డు గుంతలు గుంతలుగా ఉంది. చిన్నపాటి వర్షానికి కూడా గుంతల్లో నీరు చేరి పెద్ద చెరువును తలపిస్తుంది. మునుగోడు ఉప ఎన్నికల్లో రోడ్డు విస్తమని మంత్రులు ఎమ్మెల్యేలు మాటిచ్చారు. కానీ అమలు చేయలేదు. అధికారులు స్పందించి రోడ్డు మరమ్మతులు చేపట్టాలి.

సమస్యల పరిష్కారానికి.. 10న జమియత్ ఉలేమా బహిరంగసభ

- జాతీయ అధ్యక్షుడు మదని రాక
- ఉలేమా రాష్ట్ర అధ్యక్షుడు సాబిర్

మిర్యాలగూడ: ముస్లిం మైనార్టీల సమస్యల పరిష్కారానికి, డిమాండ్ల సాధనకు జమియత్ ఉలేమా ఆధ్వర్యంలో ఈ నెల 10న నల్లగొండ క్లాక్ టవర్ వద్ద బహిరంగసభ నిర్వహించనున్నట్లు విజయవంతం చేయాలని ఉలేమా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మౌలానా ఖలిఖ్ అహ్మద్ సాబిర్ తెలిపారు. గురువారం మిర్యాలగూడ ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో శాసనసభ రానున్న ఎన్నికలలో అన్ని రాజకీయ పార్టీలకు వారు తమ డిమాండ్లను ముందుంచెంచెందుకు రాష్ట్ర వ్యాప్తంగా పాత జిల్లా కేంద్రాల్లో బహిరంగసభలు ఇందులో భాగంగా నల్లగొండలో బహిరంగ సభ నిర్వహిస్తున్నామని ఆయన అన్నారు. రాష్ట్రంలో 16శాతం జనాభా ఉన్న గుర్తింపు లేదని, ముస్లింలకు రాజకీయ, ఉద్యోగ, ఉపాధి, సంక్షేమ పథకాలలో ఎలాంటి ప్రాతినిధ్యం, రిజర్వేషన్ లేక్ పోవడం విచారకరమని ఆయన అన్నారు. గత పాలకులు కల్పించిన 4శాతం రిజర్వేషన్ పరిరక్షణ, బీఆర్‌ఎస్ సిఎం కెసిఆర్ ముస్లింలకు 12శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని ఇచ్చిన హామీలను అమలు చేయాలని, ప్రభుత్వం ఎప్పుడు ఇస్తుందని ప్రకటించాలని, ఎస్సి, ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ లాగా ముస్లింలపై జరుగుతున్న దాడులు, వేధింపుల నియంత్రణకై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అట్రాసిటీ చట్టం



తీసుకు రావాలని కోరారు. అసహ్య, హేళన ప్రసంగాలు, మత పరమైన ఆరోపణలు చేసే వారిపై వెంటనే కేసులు పెట్టి ఫాస్ట్ ట్రాక్ కోర్టులో విచారణ జరిపి శిక్షించాలని డిమాండ్ చేశారు. సభలు ఏ రాజకీయ పార్టీలకు సంబంధం లేకుండా సభలు నిర్వహిస్తున్నామని తెలిపారు. మందిరాల పూజారులు, చర్చిల పాస్టర్లు, మస్జిద్ల ఇమాంలకు ఇళ్ల స్థలాలు, డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇవ్వాలని కోరారు. అదేవిధంగా రాష్ట్రంలో వక్ఫ్ భూములు 1,47, 000ఎకరాలు ఉండగా ప్రస్తుతం 36, 000ఎకరాలు న్నాయని, ధరణి పోర్టల్ ద్వారా వక్ఫ్ భూములు ప్రభుత్వం స్వాధీనం చేసుకున్నదని మిగిలి ఉన్న భూములను ముస్లింల సంక్షేమానికి, మస్జిద్, మదరసాలు, రాళ్లు కొట్టి జీవించే వారికి ఇవ్వాలని కోరారు. దళిత బంధులా ముస్లిం బంధు అమలు చేయాలని కోరారు. సమావేశంలో ఉలేమా డివిజన్ అధ్యక్షుడు మౌలానా మొహమ్మద్ వలి ఉల్లా, మౌలానా మొహమ్మద్ మగ్దుం, ముఫ్తీ మొహమ్మద్ రియాజ్, నియోజకవర్గ అధ్యక్షుడు మొహమ్మద్ ఉమర్, హాఫిజ్ మొహమ్మద్ రఫీ, హాఫిజ్ మొహమ్మద్ రఫీ ఖాన్ లున్నారు.

రైతులను మోసగిస్తున్న ప్రభుత్వం

- సీపీఐ(ఎం) మండలకార్యదర్శి నాగాటిరాములు

నవతెలంగాణ-చిలుకూరు

రైతులను ఎక్కువగా మోసం చేసేది కేసీఆర్ ప్రభుత్వం మాత్రమేనని సీపీఐ(ఎం) మండలకార్యదర్శి నాగాటి రాములు అన్నారు.గురువారం మండలంలోని బేతవోలు గ్రామంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు.ముఖ్యమంత్రి కేసీఆర్ 2018 ఎన్నికల మేనిఫెస్టోలో రైతుల రుణాలు రూ.లక్షలోపు మాఫీ చేస్తానని వాగ్దానం చేసి మరో నెల రోజులలో ఎన్నికలు సమీపిస్తుండడంతో రైతుల రుణాలు మాఫీ చేస్తున్నారన్నారు.రానున్న అసెంబ్లీ ఎన్నికలలో రైతులకు రుణమాఫీ చేయకుండా తప్పించుకోవడానికి చేసిన మార్గమే తప్ప వేరే మార్గం లేదన్నారు.

సీఎం సహాయనిధి నిరుపేదలకు వరం

నవతెలంగాణ-గరిడేపల్లి

సీఎం సహాయనిధి నిరుపేదలకు బంగారు పథకం లాంటిదని సర్వారం పీఏసీఎస్ చైర్మెన్ వీరంరెడ్డి శంభిరెడ్డి అన్నారు.గురువారం మండలంలోని పరెడ్డిగూడెం గ్రామంలో కందుల శంభిరెడ్డి,అలివేలమ్మకు సీఎంఆర్ఎఫ్ నుండి మంజూరైన రూ.80వేల చెక్కులను గురువారం వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ వీరంరెడ్డి లక్ష్మీ శంభిరెడ్డి, గ్రామశాఖ అధ్యక్షులు వీరంరెడ్డి అంజిరెడ్డి, కందుల శంభిరెడ్డి, లబ్దిదారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.





ధరలు తగ్గేదాకా పోరాటం ఆగదు

నవతెలంగాణ-కోదాడరూరల్

కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పెంచిన నిత్యావసర సరుకుల ధరలను తగ్గించాలని సీపీఐ(ఎం)పట్టణ కార్యదర్శిఎం.ముత్యాలు డిమాండ్ చేశారు.పట్టణంలో పెరిగిన ధరలు తగ్గించాలని ర్యాలీ అనంతరం హమాలీ అడ్డా వద్ద నిరసన తెలియజేసి మాట్లాడారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత డీజిల్,పెట్రోల్, నిత్యావసర సరుకుల ధరలు విపరీతంగా పెంచి పేద, మధ్యతరగతి ప్రజలపై భారాలు మోపిందన్నారు.ఈ కార్యక్రమంలో టౌన్ పార్టీ సభ్యులు ప్రసాద్, మహేష్,సంధ్య, భారతి, జాని,సుబ్రహ్మణ్యం, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి కృషి చేసిన అంబేద్కర్

నవతెలంగాణ-తుంగతుర్తి

బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం, పేద ప్రజల అభ్యున్నతి కోసం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఎంతగానో కృషి చేశారని, మండలపరిధిలోని వెంపటి గ్రామ సర్పంచ్ అబ్బగాని పద్మ సత్యనారాయణగౌడ్ అన్నారు. గురువారం గ్రామంలోని అంబేద్కర్ యువజన కమిటీ సభ్యులతో కలిసి అంబేద్కర్ విగ్రహ ప్రతిష్ఠాపన కోసం భూమి పూజ నిర్వహించి మాట్లాడారు.భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఆలోచన విధానాలే ఎస్సీ, ఎస్టీ,బీసీ మహిళల అభ్యున్నతికి బంగారు బాటలు వేసిందన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ గుండగాని వీరస్వామి, ఉపసర్పంచ్ భాషబోయిన వెంకన్న,బిఆర్ఎస్వి మండల అధ్యక్షులు రచ్చ నవీన్, మాజీ సర్పంచ్ కొండగడుపుల నాగయ్య, దేశబోయిన హరీష్‌యాదవ్, చరణ్,అంబేద్కర్,ఎల్లయ్య, సుధాకర్,పరుశరాములు, వీరయ్య,మురళి పాల్గొన్నారు.

సమసమాజ నిర్మాణమే సీపీఐ లక్ష్యం

నవతెలంగాణ-గరిడేపల్లి

అవినీతి లేని స్వార్థం లేని, సమ సమాజనిర్మాణం చేయడమే సీపీఐ లక్ష్యమని ఆపార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్ అన్నారు.గురువారం మండలంలోని కొండాయిగూడెం గ్రామంలో నిర్వహించిన సీపీఐ పార్టీ గ్రామ జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడారు.కడియాల అప్పయ్య అధ్యక్షతన వహించగా సీపీఐ సూర్యాపేటజిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, మహిళా సమాఖ్య తెలంగాణ రాష్ట్ర అధ్యక్షురాలు ఉస్తెల సృజన, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షులు కంబాల శ్రీనివాస్, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దూళిపాళ ధనుంజయనాయుడు, గరిడేపల్లి మండల సీపీఐ కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు, మహిళా సమాచార జిల్లా ప్రధాన కార్యదర్శి దేవరం మల్లీశ్వరి పాల్గొన్నారు

అతిథి ఉపాధ్యాయుల నియామకానికి దరఖాస్తుల స్వీకరణ

నవతెలంగాణ-తుంగతుర్తి



తాత్కాలిక అతిథి ఉపాధ్యాయుల నియామకానికి అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని తెలంగాణ గిరిజన సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల కళాశాల ప్రిన్సిపాల్ నీలారాణి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 8వ తరగతి నుండి 10వ తరగతి వరకు భౌతిక శాస్త్రం బోధించుటకు అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. సంబంధిత పోస్ట్ గ్రాడ్యుయేట్ సబ్జెక్టులో 50శాతం మార్కులు కలిగి బీఈడీ ఉత్తీర్ణత సాధించిన మహిళా అభ్యర్థులకు మొదటి ప్రాధాన్యత ఇస్తామన్నారు.అర్హులైన వారు ఈనెల 9వ తేదీ లోపు సంబంధిత సర్టిఫికెట్లతో హాజరుకావాలని సూచించారు.

పోషణమాస వారోత్సవాలు

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండలపరిధిలోని దూపహాడ్ గ్రామంలో పోషణ మాస వారోత్సవాలను గడ్డిపల్లి కేవీకేలో శిక్షణ పొందుతున్న సామాజిక విజ్ఞాన కళాశాల విద్యార్థినిలు గురువారం నిర్వహించారు.ఈ సందర్భంగా పోషణ మాస వారోత్సవాలు ప్రాముఖ్యతను వివరించారు.సురక్షితమైన కుటుంబానికి న్యుట్రిగార్డెన్ ఎంతో ముఖ్యమని తెలిపారు.గర్భిణులు, బాలింతలు,కిషోర బాలికలు తీసుకోవాల్సిన ఆహారం గురించి, సంవత్సరం లోపు పిల్లలకు ఇవ్వాల్సిన ఆహారం గురించి గ్రామస్తులకు వివరించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థినులు దివ్య, వైష్ణవి, మనోగ్న, శ్వేత, పుష్ప, దీపికరెడ్డి, శివాని, శర్వాణి, భాగ్యశ్రీ గ్రామస్థులు ఆర్తి విజయలక్ష్మి, లింగమ్మ, రవీందర్, రామనర్సమ్మ పుష్ప, పద్మ పాల్గొన్నారు.



ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండల పరిధిలోని వివిధ గ్రామాలలో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బాలబాలికలు చిన్ని కృష్ణుడు, గోపిక, రాధ, గోపికల వేషధారణలతో చూపరులను ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని అనంతారం గ్రామంలో జెడ్పీటీసీ మామిడి అనితఅంజయ్య పిల్లలు ధరించిన వేషధారణ పలువుర్ని ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల ప్రజలు, చిన్నారులు పాల్గొన్నారు.

జమిలి ఎన్నికలు ప్రజాస్వామిక వ్యవస్థకు ప్రమాదకరం

- సీపీఐ(ఎం)జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి

నవతెలంగాణ-ఆత్మకూర్ఎస్



దేశంలో జమిలి ఎన్నికలు తీసుకొచ్చి ప్రజాస్వామిక వ్యవస్థ స్థానంలో నియంతృత్వ పాశవిక వ్యవస్థను కేంద్రంలో అధికారంలో ఉన్న నరేంద్రమోడీ ప్రభుత్వం తీసుకువచ్చే కుట్రలో భాగమే జమిలి ఎన్నికలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి ఆత్మకూర్ఎస్ మండలకేంద్రంలో నిర్వహించిన ఆపార్టీ మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు.రోజురోజుకు నియంతృత్వ విధానాల ద్వారా బిజెపి ప్రజా వ్యతిరేక విధానాలను అనుసరిస్తుందన్నారు.బీజేపీ మనువాద,కార్పొరేట్ ఎజెండాను అమలు చేస్తుందన్నారు.దేశంలో బీజేపీ రెండో సారి అధికారంలోకొచ్చిన నాటి నుండి నేటివరకు రోజురోజుకు పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలను నియంత్రించడంలో విఫలమైందన్నారు.2014 ఎన్నికల సందర్భంగా బీజేపీ రెండోసారి తిరిగి అధికారంలోకి వస్తే ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని వాగ్దానం చేశారు తప్ప నేటికీ అమలు చేయలేదన్నారు.కొత్తగా ఉద్యోగాలు ఇవ్వకపోగా దేశంలో ఒక కోటి 50 లక్షల మంది యువకులుఉద్యోగాలు కోల్పోయే విధంగా బిజెపి ప్రభుత్వం చేసిందన్నారు.9 ఏండ్లలో మోడీ ప్రభుత్వం రూ.100 లక్షల కోట్ల అప్పు చేసిందన్నారు. మోడీ చేసిన అప్పుల మూలంగా ప్రతి భారతీయుడుపైన ప్రతి తలకు రూ.1.10 లక్షల అప్పుపడిందన్నారు.తెలంగాణ రాష్ట్ర విభజన సందర్భంగా తెలంగాణ రాష్ట్రానికి అనేక వాగ్దానాలు చేసిందన్నారు. కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయహోదా, బయ్యారంలో ఉక్కు ఫ్యాక్టరీ, నిజామాబాదులో పసుపు బోర్డు, రాష్ట్రానికి గిరిజన యూనివర్సిటీ, రాష్ట్రంలో మూడు ఎయిర్పోర్టు, చేనేతపై జీఎస్టీ తొలగింపు వంటివి ఉన్నాయన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అనేక హామీలు ఇచ్చింది తప్ప నేటికీ అమలు చేయలేదు అన్నారు. 2006 అటవీ హక్కుల చట్టం ప్రకారం 11,5 లక్షల ఎకరాలకు అక్కుపత్రాలు ఇస్తామని, కేవలం నాలుగు లక్షల ఎకరాలకు మాత్రమే ఇచ్చారని విమర్శించారు. దళిత, గిరిజనులకు మూడెకరాల సాగు భూమి, కార్మికులకు కనీస వేతనాల సవరింపు, పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, గృహలక్ష్మి ద్వారా ఇండ్ల నిర్మాణం, కౌలు రైతులకు రుణ హారతి కార్డులు, దళిత బంధు, బీసీ రుణాలు, మైనార్టీ రుణాలు, ఫీజురీయాంబర్స్‌మెంట్, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి, ఉద్యోగాల భర్తీ వంటి హామీలు నేటికీ అమలు కాలేదన్నారు.సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు బెల్లంకొండ చక్రయ్య అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు,జిల్లా కమిటీ సభ్యులు దండావెంకటరెడ్డి,మండల కార్యదర్శి ఆవిరె అప్పయ్య, పార్టీ మండల కమిటీ సభ్యులు దండ శ్రీనివాస్‌రెడ్డి, యాతాకుల మల్లయ్య, సోమిరెడ్డి దామోదర్‌రెడ్డి, గంపల ఎల్లయ్య,గుండు లింగయ్య,రాచకొండ సైదులు, బెల్లంకొండ వెంకటేశ్వర్లు,సానబోయిన ఉపేందర్, అండెం నారాయణమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగులకు మధ్యంతర భృతి ప్రకటించాలి

- టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావా రవి

నవతెలంగాణ-సూర్యాపేట

రాష్ట్రంలో ఉద్యోగులకు సంబంధించి రెండో పీఆర్సీ కమిటీని నియమించి వెంటనే మధ్యంతర భృతి ప్రకటించాలని టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావా రవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గురువారం స్థానిక టీఎస్‌యూటీఎఫ్ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు ఎస్.సోమయ్య అధ్యక్షతన జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు.జూలై 2023 నుండి



తెలంగాణ రాష్ట్రంలోని ఉద్యోగులు ఉపాధ్యాయులకు రెండవపీఆర్సీ అమలు చేయాల్సిన నేపథ్యంలో వెంటనే పీఆర్సీ కమిటీని నియమించాలని కోరారు.అదేవిధంగా మధ్యంతరభృతిని ప్రకటించి అమలు చేయాలని తెలిపారు.మనఊరు -మన బడి పథకంలో ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పిస్తున్న ప్రభుత్వం వాటి రక్షణకు పరిశుభ్రతకు సర్వీస్ పర్సన్స్‌ను వెంటనే నియమించాలన్నారు.మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల బదిలీలకు సంబంధించి కోర్టు కేసులు పరిష్కరించి వెంటనే బదిలీలు చేపట్టాలని, కేజీబీవీలలో పనిచేస్తున్న సిబ్బందికి మినిమం బేసిక్ పే అమలుకు చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు.వివిధ గురుకులాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు పనిభారం తగ్గించి పారిటీ స్కేల్స్ అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సీహెచ్.రాములు మాట్లాడుతూ బదిలీలు పదోన్నతుల ప్రక్రియను ఎలాంటి అవకతవకలకు ఆస్కారం లేకుండా పారదర్శకతతో పూర్తిచేసేలా చర్యలు చేపట్టాలని కోరారు.రాష్ట్రంలోని ఉద్యోగ ఉపాధ్యాయులకు పెన్షనర్లకు రెండేండ్ల నుండి ఒకటో తేదీన జీతాలు చెల్లించడం లేదన్నారు.దాని వలన ఉద్యోగులు నష్టపోతున్నారని తెలిపారు.ఒకటో తేదీన జీతాలు చెల్లించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న సప్లిమెంటరీ బిల్స్ వెంటనే విడుదల చేయాలని కోరారు.ఈ సమావేశంలో జిల్లా ప్రధానకార్యదర్శి ఎస్.అనిల్‌కుమార్,రాష్ట్ర ఆడిట్‌కమిటీ సభ్యులు జే.యాకయ్య ,జిల్లా ఉపాధ్యక్షులు పి.శ్రీనివాసరెడ్డి,జిల్లా కోశాధికారి జి వెంకటయ్య,జిల్లా కార్యదర్శులు ఎం. వెంకన్న, ఆర్. దామోదర్, ఆర్.రవీందర్, బి.పాపిరెడ్డి, నాగేశ్వర్‌రావు,బి.ఆడం, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ ఎస్.సాంబయ్య, ఆడిట్ కమిటీ సభ్యులు సీహెచ్ రమేష్, అకాడమిక్ కన్వీనర్ ఆర్.శ్రీను,సోషల్ మీడియా కన్వీనర్ డి.శ్రీనివాసచారి పాల్గొన్నారు.

అర్హులకు సంక్షేమ పథకాలు అందేలా కృషి

- ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి

నవతెలంగాణ-హుజూర్‌నగర్

అర్హులైన పేదవారందరికీ రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తానని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు.గురువారం స్థానిక రామస్వామి గట్టు వద్ద సుమారు 100మంది బీఆర్ఎస్‌లో చేరారు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హులైన వారందరికీ బీసీబంధు, ఎస్సీబంధు, కల్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ వంటి అనేక ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూస్తానన్నారు.ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి ఎవ్వరూ కూడా దళారులను ఆశ్రయించొద్దని, నేరుగా తన దృష్టికి తీసుకురావాలన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్‌పట్టణ కార్యదర్శి చిట్యాల అమర్‌నాథ్‌రెడ్డి పాల్గొన్నారు.



రైతులకు సాగు మెళకువలపై అవగాహన



నవతెలంగాణ-చివ్వెంల

గ్రామీణ కృషి అనుభవ కార్యక్రమంలో భాగంగాలయోలా అకాడమీ డిగ్రీ,పీజీ కళాశాల, సికింద్రాబాద్, యూనివర్సిటీకి చెందిన బీఎస్సీ వ్యవసాయ డిగ్రీ కోర్సు విద్యార్థులు నూతన సస్యరక్షణ మందులు, మిశ్రమాల వాడకంలో మెళకువలు గురువారం చివ్వెంల మండల కేంద్రంలో రైతులకు అవగాహన కల్పించినట్లు గడ్డిపల్లి కేవీకే శాస్త్రవేత్త ఎ.కిరణ్‌కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థినులు వివిధ అంశాలను రైతులకు వివరించారు.రెండు మూడు మందులు అందుబాటులో ఉండి ఎన్నుకొనే అవకాశం వున్నప్పుడు, ఆ మందు విషపూరిత గుణాన్ని బట్టి తక్కువ హాని కలిగించే మందును ఎన్నుకోవాలన్నారు.మందు ప్యాకింగ్‌పై త్రిభుజాకారంలో వివిధ రంగుల ద్వారా విషపూరిత గుణాన్ని తెలియజేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో విద్యార్థినులు చింతల గాయత్రి, సౌమ్య, నిమిష, మేరీ, శ్రీరమ్య రైతులు వరకటపు వెంకటరాములు,బొప్పని శ్యాంసన్, దావిద్, ఇట్టమల్ల రాజ్‌కుమార్, శైలజ, కుమార్, ఇట్టమల్ల నిర్మలమ్మ, వెంకన్న,చంద్రమ్మ, రాములు, సులోచన, సోస్రమ్మ, ఎమ్మెలమ్మ, సాత్విక్ పాల్గొన్నారు.

జాతరను ప్రశాంతంగా నిర్వహించుకోవాలి

- డీఎస్పీ ప్రకాష్‌యాదవ్

నవతెలంగాణ-హుజూర్‌నగర్

ఈనెల 10వ తేదీ ఆదివారం పట్టణంలో జరిగే ముత్యాలమ్మ జాతరను ప్రజలు శాంతియుతంగా ప్రశాంతంగా నిర్వహించుకోవాలని కోదాడ డి.ఎస్.పి ప్రకాష్ యాదవ్ అన్నారు గురువారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడారు.రాష్ట్రంలో జరిగే అతిపెద్ద జాతరలలో హుజూర్‌నగర్‌లో జరిగే ముత్యాలమ్మ జాతర కూడా ఒకటి అన్నారు.ముత్యాలమ్మ జాతర సందర్భంగా పట్టణంలో ముత్యాలమ్మ గుళ్ళకు 40 నుండి 50 వేల మంది వచ్చే అవకాశం ఉందన్నారు.పట్టణంలోని వారే కాకుండా వారి బంధువులు చుట్టాలు కూడా ఈ జాతరకు వస్తారన్నారు గుడి చుట్టూ తిరిగే ఎడ్లబండ్లు ప్రభలు ఒక పద్ధతి ప్రకారం పోలీసుల సలహా ప్రకారం ట్రాఫిక్కు ఇబ్బంది లేకుండా నిర్వహించుకోవాలన్నారు. ఈ నెల 9వ తేదీన జరిగే మెగాలోక్‌అదాలత్‌ను విజయవంతం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో సీఐ రామలింగారెడ్డి,ఎస్ఐ హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.





నేడు సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా సదస్సు

- రైతుసంఘం రాష్ట్ర నాయకులు మల్లునాగార్జున్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

ఈనెల 8న జిల్లాకేంద్రంలోని మల్లు వెంకటనర్సింహారెడ్డి భవన్‌లో జరిగే సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్ కేఎం) జిల్లా సదస్సును విజయవంతం చేయాలని తెలంగాణ రైతుసంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు మల్లు నాగార్జున రెడ్డి, అఖిల భారత రైతుకూలీ సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మండారి డేవిడ్‌కుమార్, తెలంగాణ రాష్ట్ర రైతుసంఘం జిల్లా గౌరవాధ్యక్షులు మూరగుండ్ల లక్ష్మయ్య అఖిలభారత రైతుకూలీ సంఘం జిల్లా నాయకులు పేర్ల నాగయ్య పిలుపునిచ్చారు. గురువారం స్థానిక మల్లు వెంకటనర్సింహారెడ్డి భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు.రైతులకు బడ్జెట్‌లో నిధులు పెంచాలని కోరారు. విత్తనాలు, ఎరువులు, విద్యుత్ వంటి వాటికి సబ్సిడీలు పెంచాలన్నారు. రైతు పండించిన పంటకు యమ్. ఎస్ స్వామినాథన్ సిఫారసు ప్రకారం పెట్టుబడికి 50 శాతం కలిపి మద్దతు ధర(ఎం ఎస్ పి) చట్టబద్ధం చేయాలన్నారు. రైతుల ఆత్మహత్యల నివారణకు ప్రతిష్ఠ చర్యలు తీసుకోవడంలో కేంద్ర ప్రభుత్వం ఘోరంగా వైఫల్యం చెందిందన్నారు. కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా ఉన్న ఫసల్ బీమా యోజన పథకాన్ని సవరించి సమగ్ర పంటల బీమా పథకాన్ని తీసుకురావాలని కోరారు. వాతావరణ మార్పుల నేపథ్యంలో కరువు, వరదలు పంట సంబంధిత వ్యాధుల వలన పంట పొలాలు నష్టపోయిన రైతులకు పరిహారం అందించేందుకు అన్ని పంటలకు బీమా పథకాన్ని అందించాలన్నారు.జిల్లా సదస్సుకు తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తీగల సాగర్, అఖిల భారత రైతుకూలీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి.కోటేశ్వరరావు తదితరులు హాజరవుతున్నారని చెప్పారు.ఈ సమావేశంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు, తెలంగాణ రైతుసంఘం జిల్లా కార్యదర్శి దండా వెంకట్‌రెడ్డి, అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి బొడ్డు శంకర్, వివిధ సంఘాల నాయకులు నాగిరెడ్డి,శేఖర్ రెడ్డి,వందిరి సత్యనారాయణరెడ్డి,రెడ్డి మోహన్‌రెడ్డి, బోళ్ల నాగేందర్‌రెడ్డి,నారాయణవీరారెడ్డి, కునుకుంట్ల సైదులు తదితరులు పాల్గొన్నారు.



హమాలీకార్మికులకు ప్రభుత్వ గుర్తింపు కార్డులివ్వాలి

నవతెలంగాణ-కోదాడరూరల్

రాష్ట్ర ప్రభుత్వం ఎఫ్‌సీఐ గోడౌన్ హమాలీ కార్మికులకు ప్రభుత్వ గుర్తింపు కార్డులు,యూనిఫామ్, ప్లే షిప్స్ ఇవ్వాలని సీఐటీయూ జిల్లా కోశాధికారి కోటగిరి వెంకటనారాయణ డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలో పశువుల సంతలో గోడౌన్ హమాలీ కార్మికుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు.రాష్ట్రంలో వివిధ ఎఫ్‌సీఐ గోడౌన్‌లలో కొన్నేండ్లుగా పనిచేస్తున్న కార్మికులకు ప్రభుత్వం నుంచి సౌకర్యాలు అందడం లేదన్నారు. టన్నులకొద్దీ ధాన్యాన్ని ఎగుమతి పనిచేస్తూ 50 ఏండ్లకే వృద్ధులుగా మారిపోతున్నారని తెలిపారు.కనీసం ప్రభుత్వ గుర్తింపు కార్డులకు కూడా నోచుకోవడం లేదన్నారు.ఏడాదికోసారి దుస్తులు ఇవ్వాల్సి ఉండగా రెండేండ్లవుతున్నా యూనిఫామ్ లేదన్నారు.ఈ సమావేశంలో సీఐటీయూ పట్టణ కార్యదర్శి ఎం.ముత్యాలు, కార్మికులు మన్యం లింగయ్య, గడ్డమీద శ్రీను, జంగిలి, సతీష్,వీరయ్య, సత్యం, కోటేశ్వరావు, సైదులు, నాగరాజు పాల్గొన్నారు.

రైతు రుణమాఫీని 2023 వరకు వర్తింపజేయాలి

నవతెలంగాణ-నాగారం

రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రైతు రుణమాఫీని 2023 సంవత్సరం వరకు వర్తింపచేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కడియంకుమార్ డిమాండ్ చేశారు.గురువారం ఆయన విలేకర్లతో మాట్లాడారు.అకాల వర్షాలకు రైతుల పంట నష్టం కలిగి ఇబ్బందులు పడుతుంటే రాష్ట్ర ప్రభుత్వం మొక్కుబడిగా 2018 వరకే రుణమాఫీని వర్తింఎజేయడం బాధాకరమైన విషయమన్నారు.ఈ కార్యక్రమంలో గూడపూరి వెంకటేశ్వర్లు,తంగెళ్ల వెంకన్న మారయ్య బిక్షం స్వరూప తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి చెక్కు అందజేత

నవతెలంగాణ-తిరుమలగిరి

హైదరాబాద్‌లోని తన నివాసంలో గురువారం తిరుమలగిరి మండలం వెలిశాల గ్రామానికి చెందిన పల్లె కృష్ణ కు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన రూ.42, వేల రూపాయల చెక్కును అందజేశారు.రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ నిరుపేదల కోసం సీఎం సహాయ పథకాన్ని అమలు చేస్తున్నారని అని చెప్పారు.



రాష్ట్రంలో అధికారంలోకొచ్చేది కాంగ్రెస్సే : ఎంపీ

నవతెలంగాణ-కోదాడరూరల్

రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని నల్లగొండ ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. జోడో యాత్ర చేపట్టి సంవత్సరం పూర్తయిన సందర్భంగా గురువారం పట్టణంలోని కాంగ్రెస్ క్యాంప్ కార్యాలయం నుండి ఖమ్మం క్రాస్‌రోడ్ వద్దకు పాదయాత్ర నిర్వహించారు. అనంతరం పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడారు.దేశ సమగ్రత సమైక్యతకు ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందన్నారు. దేశాన్ని కాపాడుకునేందుకు రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జూడో యాత్ర దేశ చరిత్రలోనే చారిత్రాత్మక ఘట్టమని కితాబు ఇచ్చారు. కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు 150 రోజులపాటు 3500 కిలోమీటర్ల పాదయాత్ర రాహుల్ చేపట్టారన్నారు రాహుల్‌గాంధీ భారత్ జోడో నఫరత్ చోడో అనే నినాదంతో దేశాన్ని ఏకం చేసేందుకు చేసిన యాత్ర విజయవంతమైనదన్నారు.అనంతరం అన్ని మండలాల అధ్యక్షులతో పాటు ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతిరెడ్డి, టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీనారాయణరెడ్డి, వివిధ మండలాల అధ్యక్షులు, గ్రామ శాఖ అధ్యక్షులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
యాదాద్రి భువనగిరి
శుక్రవారం | సెప్టెంబర్ 08,2023 | www.navatelangana.com

సీఎం కేసీఆర్‌తోనే గ్రామాలు అభివృద్ధి

నవతెలంగాణ -ఆలేరు రూరల్

సీఎం కేసీఆర్ తోనే గ్రామాలు అభివృద్ధి చెందాయని గ్రామ శాఖ అధ్యక్షులు జనగాం వెంకట పాపిరెడ్డి అన్నారు గురువారం మండలంలోని కొల్లూరు గ్రామంలో పార్టీ సమావేశంలో వారు మాట్లాడుతూ ఆలేరు శాసన సభ్యురాలు ప్రభుత్వ విప్పు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి సౌజన్యంతో కొల్లూరు గ్రామంలో ముస్లిం పవిత్ర ప్రదేశం మసీదుకి 5 లక్షల రూపాయల నిధులు మంజూరు చేసినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. తొందరలోనే పనులు ప్రారంభిస్తామని పేర్కొన్నారు. ముందు ముందు ఇలాంటి సేవా కార్యక్రమాలు ఎన్నో చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాల సెంటర్ చైర్మన్ దారా సురేష్, గొర్ల కాపరుల సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు గాజుల చంద్రయ్య ,నాయకులు సంజీవ ,మధు తదితరులు పాల్గొన్నారు.

గుట్టలో బీసీల సింహగర్జన పోస్టర్ ఆవిష్కరణ



నవతెలంగాణ -యాదగిరిగుట్ట

హైదరాబాద్ సరూర్నగర్ లో నిర్వహించే బీసీల జాతీయ సింహగర్జన సభను విజయవంతం చేయాలని గురువారం గుట్టలో సభకు సంబంధించిన పోస్టర్ ను ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో పిసిసి ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్య బిసి సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కాదురి అచ్చయ్య ఉపాధ్యక్షులు బొజ్జ సాంబేష్, నాయకులు లంకలపల్లి వెంకటరత్నం,గుండ్లపల్లి భరత్ ,కళ్లెం శ్రీనివాస్,బందారపు బిక్షపతి, గుండ్లపల్లి నరసింహతో పాటు బీసీ నాయకులు పాల్గొన్నారు.

13, 14 వ తేదీల్లో సీపీఐ(ఎం) మండల స్థాయి రాజకీయ శిక్షణా తరగతులు



- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ

నవతెలంగాణ- భువనగిరి రూరల్

ఈనెల 13 14 తేదీల్లో బస్వాపురం గ్రామంలోని ఫంక్షన్ హాల్ లో నిర్వహిస్తున్న సీపీఐ(ఎం) మండల రాజకీయ శిక్షణా తరగతులను జయప్రదం చేయాలని ఆ సానికట రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా పిలుపునిచ్చారు. శుక్రవారం మండల పరిధిలోని బస్వాపురం గ్రామంలో కరపత్రం విడుదలచేసి ఆయన మాట్లాడారు. కేంద్రంలో మోడీ బీజేపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రజల పైన అనేక భారాలు మోపుతున్న పరిస్థితి ఉన్నదని రోజు రోజు గ్యాసు, పెట్రోల్ ,డీజిల్ ధరలు పెంచడంతో నిత్యవసర వస్తువుల ధరలు పెరిగి పేదలు అనేక ఇబ్బందులు పడుతున్న పరిస్థితి ఉన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. పెంచిన ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ శిక్షణా తరగతులను మాజీ శాసనమండలి సభ్యులు, ఆ పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు ప్రారంభిస్తారని, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ, పార్టీ జిల్లా కార్యదర్శి ఎం డి జహంగీర్ బోధిస్తారని తెలిపారు. సభ్యులందరూ అధిక సంఖ్యలో పాల్గొని రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి దయ్యాల నర్సింహ్మా , మండల కార్యదర్శి వర్గ సభ్యులు అన్నంపట్ల కృష్ణ , కొండ అశోక్ , మండల కమిటీ సభ్యులు రాసాల వెంకటేష్ , శాఖ కార్యదర్శి నరాల చంద్రయ్య , సభ్యులు ఉడుత విష్ణు, మద్దెపురం బాల్ నర్సింహ్మా, మచ్చ భాస్కర్,రాసాల దేవేందర్ లు పాల్గొన్నారు.

ప్రభుత్వానికి ప్రజల గోడు పట్టదా?

- ప్రజా చైతన్యయాత్రలో చలమల

నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం



బీఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రజల గోడు పట్టదా అని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చలమల కృష్ణారెడ్డి ప్రశ్నించారు. ప్రజా చైతన్య యాత్ర 15వ రోజు మండలంలోని కొత్తలాపురం గుడిమల్కాపురం కురుమ కొత్తగూడెం పుట్టపాక గ్రామాల్లో కొనసాగింది. గ్రామ గ్రామాన మహిళలు తిలకం దిద్ది నివాళిలతో స్వాగతం పలికారు.ఆయా గ్రామాల్లో నిర్వహించిన సభల్లో ఆయన మాట్లాడారు. మునుగోడు ప్రజల గోడు టిఆర్ఎస్ ప్రభుత్వానికి పట్టడం లేదన్నారు. ఆయా గ్రామాలకు వెళ్లే లింకు రోడ్లు అధ్వానంగా తయారయ్యారు అన్నారు. చెప్పులు చేత పట్టుకొని ప్యాంటు పైకెత్తుకుని నడవాల్సిన దుస్థితి ప్రజలకు దాపరిచిందన్నారు. తాగునీరు, సాగునీరు సౌకర్యం లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. మునుగోడు ప్రాంతానికి సాగునీరు అందించేందుకు నిర్మించ తలపెట్టిన ప్రాజెక్టు పూర్తి చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. ఈ ప్రాంతం నుంచి గెలుపొందిన ఎమ్మెల్యేలు నిధులు తీసుకురావడంలో విఫలం చెందినట్లు ఆరోపించారు.తను ఆశీర్వదించి గెలిపిస్తే మునుగోడు అభివృద్ధి చేసి తీరుతానన్నారు. మునుగోడు ప్రజల గోడు తీర్చడానికే తాను రాజకీయాల్లోకి వచ్చానన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు ఏపూరి సతీష్,నాయకులు బుజ్జి, మందుగల బాలకృష్ణ,రాసమల్ల యాదయ్య, కే.ప్రజ్ఞానాయక్,అక్బర్ అలీ,ఆయా గ్రామ శాఖ అధ్యక్ష కార్యదర్శులు పలువురు నాయకులు పాల్గొన్నారు.

గుర్తు తెలియని వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

నవతెలంగాణ- ఆలేరుటౌన్

గుర్తుతెలియని వ్యక్తుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆలేరు ఎస్సై.జి.వెంకట శ్రీనివాస్ ఆలేరు పట్టణ మండల , ప్రజలను కోరారు. ఇటీవల జిల్లాలోని ఆత్మకూరు మండలం తుక్కపుర్ గ్రామంలో ఓక అపరిచిత వ్యక్తి చామన చాయ రంగు ఎత్తు దాదాపు 5 ఫీట్లు గల ధోతి కట్టుకున్న ఉన్న వ్యక్తి "అల్లము రబ్బ" "అల్లము రబ్బా" అంటూ తిరుగుతూ ఉండగా ఒక ఇంట్లో వాళ్ళు అల్లం రబ్బ కోని ఇంట్లోకి వెళ్ళాక అతను వాళ్ళఇంటికీ వెళ్ళి కొంచం నీళ్ళు తాగడానికి అడిగి తాగిన తర్వాత మీ ఇంట్లో ఆ దోషం వుంది ఈ దోషం వుంది అని మాయ మాటలు చెప్పి ఇంట్లోకి వచ్చి వాళ్ళ దగ్గర పసుపు తీసుకొని ఆ పసుపు వాళ్ళ చేతికి పూయగ ఎదో మాయ చేయగా వాళ్ళ వాళ్ళ పుస్తల తాడు ఇంట్లో ఉన్న ముగ్గురూ ఆడ వాళ్ళు అతనికి ఇచ్చేశారని, వాళ్ళ ఇంట్లోని మగ మనిషీ కూడా అతని దగ్గర ఉన్న 25,000/- అతనికి ఇచ్చేశాడని తెలియజేశారు. ఆలేరు పట్టణ ప్రజాప్రతినిధులు , మండలంలోని వివిధ గ్రామాల సర్పంచ్ లు,గ్రామంలో దొంగతనాల గుఱించి అప్రమత్తంగా ఉండాలని, అపరిచిత వ్యక్తులను ఇంట్లోకి పిలిచి మోసపోవద్దని పేర్కొన్నారు. నగదు ,బంగారం నగలు తగిన విధంగా భద్రపరచుకోవాలన్నారు. మా నీతులు సంచరించినట్లయితే 100కు డయల్ చేయాలని కోరారు.

ఘనంగా రావి నారాయణరెడ్డి 31వ వర్ధంతి

నవతెలంగాణ-ఆలేరుటౌన్



భారత కమ్యూనిస్టు పార్టీ, తెలంగాణ రైతాంగ, సాయుధ, పోరాట యోధుడు పార్లమెంటు సభ్యుడు రావి నారాయణరెడ్డి అని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చెక్క . వెంకటేష్ అన్నారు. పార్టీ కార్యాలయంలో గురు వారం సీనియర్ జిల్లా నాయకులు ఆయిలి. సత్తయ్యతో కలిసి రావి నారాయణరెడ్డి 31 వ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నైజాం నిరంకుశ



పరిపాలనలో రజాకార్లకు, దేశముకులకు వ్యతిరేకంగా, తెలంగాణ సాయుధ పోరాటాంలో నారాయణరెడ్డి ,బద్దం ఎల్లారెడ్డి మగ్ధూం పోరాటం జరిపారన్నారు. ట్యాంక్ బండి పైన ఆయన విగ్రహం పెట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. జి. స్వామి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో సిహెచ్. పరశురాములు, తెడ్డు ఆంజనేయులు, పోతు. ప్రవీణ్, మాటూరు. జానమ్మ, కిష్టయ్య, వెంకటేష్ , ఐలయ్య, రవి , సరళ, లక్ష్మి, పూలమ్మ, శీను ,ఉప్పలయ్య ,నాగమణి, మల్లయ్య , జాంగిర్ బి , లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

చౌటుప్పల్:తెలంగాణ సాయుధ పోరాటంలో, దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్న గొప్ప వ్యక్తి రావి నారాయణరెడ్డి 33వ వర్థంతిని గురువారం పట్టణకేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో ఆ పార్టీ మండలకమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండలకార్యదర్శి పల్లె శేఖర్‌రెడ్డి, నాయకులు పిల్లి శంకర్, కొండూరు వెంకటేశ్, టంగుటూరి రాములు, బద్దుల సుధాకర్, రొండి నర్సింహా, బోయ మంకులు పాల్గొన్నారు

రాజాపేట:రాజపేట మండల కేంద్రంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు రావి నారాయణరెడ్డి 31 వర్ధంతిని సిపిఐ మండల కార్యదర్శి చిగుళ్ల లింగం ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. రావి నారాయణరెడ్డి ఆనాడు రైతాంగ సాయుధ పోరాటానికి పిలుపునిచ్చి దున్నేవానికి భూమి కావాలని వందలాది ఎకరాల భూములను పంచిన చరిత్ర రావి నారాయణరెడ్డి కే దక్కిందని తెలిపారు. ఆనాడు రావి నారాయణరెడ్డి ,బద్దం ఎల్లారెడ్డి ఆరుట్ల రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో సాయుధ పోరాటానికి పిలుపునిచ్చి భూమికోసం, భుక్తి కోసం,వెట్టి చాకిరి విముక్తి కావాలని సమసమాజ స్థాపన కోసం కృషి చేశారు. దోపిడి లేని రాజ్యం కోసం గ్రామాలలో భూస్వాముల దొరల ఆగడాలకు వ్యతిరేకంగా నిజాం ప్రభువును గద్దించడంలో ముఖ్యపాత్ర పోషించినటువంటి మహనీయుడు రావి నారాయణరెడ్డి అని జిల్లా కమ్యూనిస్టు పార్టీ నాయకులు కొల్లూరి రాజయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో కోయరాజు, రామచంద్రం, మూలపోచయ్య బొడ్డుల ఆదినారాయణ, తదితరులు పాల్గొన్నారు.

ఉచిత డ్రైవింగ్ లర్నింగ్ లైసెన్స్ పంపిణీ

నవతెలంగాణ -బొమ్మలరామారం

మండలంలోని నాగినేనిపల్లి గ్రామాల్లో గ్రామ సర్పంచ్, మండల్ యూత్ అధ్యక్షులు బట్కిరి బీరప్ప ఆధ్వర్యంలో ఉచిత డ్రైవింగ్ లర్నింగ్ లైసెన్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...డీసీసీబీచైర్మెన్ గొంగిడి మహేందర్రెడ్డి యువసేన ఆధ్వర్యంలో నియోజవర్గంలోని యువత కోసం ప్రత్యేకంగా వారి సొంత నిధులతో ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ కార్యక్రమాన్ని చేపట్టిన సందర్భంగా మండలంలో నాగినేనిపల్లి గ్రామాలతో పాటు వివిధ గ్రామాలలో లెర్నింగ్ లైసెన్స్ పంపిణీ చేయడం జరిగిందని,డ్రైవింగ్ లైసెన్స్ చాలా ముఖ్యమైనది ఎందుకంటే ఒక బైక్పై వెళ్తున్న యాక్సిడెంట్ గానీ, ఇన్సూరెన్స్ క్లైమే గాని ఆర్టీవో, పోలీసులు పట్టుకుంటే వారికి ఓ భద్రతగా డ్రైవింగ్ లైసెన్స్ ఎంతో ఉపయోగపడుతుంది అన్నారు.యువత ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు సాయిరెడ్డి,వార్డు సభ్యులు మంజుల సత్యనారాయణ,మహేష్, ఉపేందర్, మహేందర్ సీనియర్ నాయకులు ఎల్లయ్య,అంజిరెడ్డి,సామయ్య, యువకులు పాల్గొన్నారు.



వెలగని విద్యుత్ దీపాలు

- అంధకారంలో పట్టణం

నవతెలంగాణ- ఆలేరుటౌన్

ఆలేరు పట్టణంలో రాత్రి అయింది, అంటే చాలు విద్యుత్ దీపాలు వెలగడం లేదు. కొన్నిచోట్ల పట్టపగలే విద్యుత్ దీపాలు వెలుగుతుంటాయి. జాతీయ రహదారికి ఇరువైపుల పట్టణంలో రైల్వే గేట్ నుండి మొదలుకొని, రైల్వే స్టేషన్ ,బస్ స్టేషన్, పాటు పలుచోట్ల ఐ మాస్ ,ఇతర విద్యుత్ దీపాలు పూర్తిస్థాయిలో వెలగకపోవడంతో చీకట్లు కమ్ముకుంటున్నాయి. విద్యుత్ దీపాలు వెలగకపోవడంతో రోడ్డు ప్రమాదాలు సైతం జరుగుతున్నాయని పట్టణ ప్రజలు చెబుతున్నారు. చీకటి కారణంగా రోడ్డుకిరువైపులా ఉన్న చిరు వ్యాపారుల, వ్యాపారం సరిగా సజావుగా సాగడం లేదంటున్నారు. విద్యుత్ దీపాలు వెలగకుండా పోవడంతో , రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని వాహనాదారులు చెబుతున్నారు . గత రెండు, మూడు నెలల నుండి విద్యుద్దీపాలు వెలగడం లేదని సంబంధిత కాంట్రాక్టర్ పట్టించుకోవడంలేదని, మెయింటెనెన్స్ చేయాల్సిన కాంట్రాక్టర్ మొద్దు నిద్రలో ఉన్నాడని స్థానికులు ఆరోపిస్తున్నారు. స్థానిక పురపాలక సంఘం పాలకుల, అధికారుల దృష్టికి సైతం పలువురు తీసుకువెళ్లినప్పటికీ స్పందన కరువైందని ఆరోపిస్తున్నారు. విద్యుత్ దీపాలను వెంటనే పునరుద్ధరించాలని ప్రజలు కోరుతున్నారు.



రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడు హర్షవర్ధన్‌రెడ్డిని సన్మానించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో గురువారం రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కంచర్ల హర్షవర్ధన్‌రెడ్డిని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికితీయడంలో గురువుల పాత్ర ఎంతో ముఖ్యమైందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధికి పెద్ద పీట వేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, నాయకులు ఢిల్లీ మాధవరెడ్డి, బొడిగె బాలకృష్ణగౌడ్, ఉడుగు రమేశ్‌గౌడ్, మున్న పాల్గొన్నారు.



మన్నె శ్రీనివాస్‌ను సన్మానించిన నర్సింహాగౌడ్

నవతెలంగాణ-చౌటుప్పల్

భువనగిరి పార్లమెంట్ ఎన్నికల పరిశీలకులు, కర్ణాటక రాష్ట్ర శాసనసభ్యులు మన్నె శ్రీనివాస్‌ను గురువారం చౌటుప్పల్ కాంగ్రెస్‌పార్టీ మున్సిపల్ అధ్యక్షులు సుర్వి నర్సింహాగౌడ్ పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గంలోని ప్రతి కార్యకర్త పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలన్నారు. పార్టీ కోసం పనిచేసే ప్రతి ఒక్కరికి తప్పక గుర్తింపు లభిస్తుందన్నారు.



పేదలపై ధరల భారం మోపుతున్న ప్రభుత్వాలు

నవతెలంగాణ-మోత్కూరు

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇష్టారాజ్యంగా ధరలు పెంచుతున్నాయని, పేద ప్రజలపై మోయలేని భారం మోపుతున్నాయని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యుడు బొల్లు యాదగిరి విమర్శించారు. ధరల భారం, ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ మోత్కూరు మండలం పాటిమట్ల గ్రామంలో గురువారం ఆ పార్టీ ఆధ్వర్యంలో నల్ల జెండాలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో మోడీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఇచ్చిన హామీలు అమలు చేయకపోగా వంట గ్యాస్, పెట్రోల్, డీజిల్, నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెంచారని, జీఎస్టీ పేరుతో ప్రతి వస్తువుపై పన్నులు వేయడంతో పేద, మధ్య తరగతి ప్రజలు ఆర్థిక భారంతో నిత్యావసర వస్తువులు కొనలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు, నాయకులు రాచకొండ కనకయ్య, కురిమేటి యాదయ్య, దడిపెల్లి ప్రభాకర్, బండి రవి, మెతుకు సాయిలు, రాములమ్మ, ఎల్లయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు.

దాతృత్వం చాటుకున్న కొంచం భాస్కర్‌రెడ్డి

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

పంతంగి గ్రామానికి చెందిన బోయ రామ నరసమ్మ కొద్దిరోజుల క్రితం అనారోగ్యంతో చనిపోయారు. ఈ విషయం తెలుసుకున్నా కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కొంతం భాస్కర్ రెడ్డి గురువారం పదివేల ఆర్థిక సాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ చౌటుప్పల్ మండల అధ్యక్షులు బోయ దేవేందర్,ఎన్ఎస్ యు ఐ మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు రాచకొండ భార్గవ్,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ఊదరి శ్రీనివాస్ ,గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి అంతటి రవి తదితరులు పాల్గొన్నారు.

రూ.10వేల ఆర్థికసాయం అందజేత

ఆలేరు రూరల్:మండలంలోని మందనపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు పిల్లలమర్రి భాస్కర్ ఇటీవల గుండెపోటుతో హఠాత్ మరణం చెందగా గ్రామ పార్టీ కార్యకర్తల తరఫున వారి కుటుంబ సభ్యులకు గురువారం 10000 రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు .అనంతరం బీర్ల ఫౌండేషన్ తరఫున 50 కిలోల బియ్యం పంపిణీ చేశారు .ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు నోముల వెంకటేష్, గౌరవాధ్యక్షులు అంజయ్య, నోముల చంద్రయ్య, వార్డు సభ్యులు కడకంచి పద్మ రాజు, మిల్క్ సెంటర్ చైర్మన్ కృష్ణ ,యువత అధ్యక్షులు సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఏటా రెండు కోట్ల ఉద్యోగాల భర్తీ హామీని మోడీ ప్రభుత్వం నెరవేర్చాలి

- పేదలకు అకౌంట్లో 15 లక్షలు జమ చేయాలి

నవ తెలంగాణ -ఆలేరు టౌన్



గత ఎన్నికలలో బీజేపీ ,నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రతి ఏటా రెండు కోట్ల ఉద్యోగాల భర్తీ హామీని, నిరుపేదలకు అకౌంట్లో 15 లక్షల రూపాయల జమ చేస్తామని ఇచ్చిన హామీని, వెంటనే అమలు చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు ఎంఏ ఇక్బాలు అన్నారు. ఆలేరు పట్టణంలో గురువారం కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు గత ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, రాష్ట్ర కమిటీ పిలుపుమేరక సిపిఎం ఆధ్వర్యంలో బస్టాండ్ చౌరస్తా వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి రావడం కోసం ప్రజలకు అనేక హామీలు ఇచ్చిందని చెప్పారు.ప్రజలను మోసం చేసి గద్దెని ఏక్కారని, అధికారంలోకి వచ్చిన తరువాత ఉద్యోగాలు ఇవ్వకపోగా నిరుద్యోగం పెంచి పోషించారని అన్నారు. ఓట్ల కోసం వచ్చే పాలకులకు, ఓటు హక్కుతో తగిన బుద్ధి చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ మోరిగాడి.రమేష్ , సింగిల్ విండో మాజీ చైర్మన్ మోరిగాడి. చంద్రశేఖర్ , సిపిఎం మండల నాయకులు సూదగాని. సత్య రాజయ్య , గణగాని. మల్లేశం, నల్ల మాస .తులసయ్య , వడ్డేమాన్. బాలరాజు , మోడీగారి.లక్ష్మణ్ ,మోరిగాడి. అశోక్, మొరిగాడి. అంజయ్య ,మిట్ట . శంకరయ్య, యాదగిరి ,రాజు తదితరులు పాల్గొన్నారు.

అస్తవ్యస్త రోడ్డుపై వరినాట్లతో సీపీఐ(ఎం) నిరసన

నవతెలంగాణ -రామన్నపేట



మండలంలోని సిరిపురం గ్రామంలో అస్తవ్యస్తంగా మారి గుంతలు ఏర్పడి బురుదమయంగా మారిన రోడ్డులో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో గురువారం వరి నాట్లు వేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆ పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి అంబటి మల్లారెడ్డి, ఎంపిటిసి బడుగు రమేష్ మాట్లాడుతూ సిరిపురం గ్రామంలో ప్రదాన రోడ్డు మార్గం పుర్తిగా దెబ్బతిని బురదమయంగా మారడంతో ప్రజలు, వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి ఊరిలో ఉన్న రహదారిని సిసి రోడ్డుతో నిర్మించి ప్రజల సమస్యను పరిష్కరించాలని కోరారు. . ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మిర్యాల భాస్కర్, సీనియర్ నాయకులు అంబటి సురెందర్ రెడ్డి, శాఖ సహాయ కార్యదర్శి దోమలపల్లి నర్సింహ్మా, కూనూరు వెంకటేశం, వార్డు సభ్యులు గుంజ రాధసైదులు, ఏళ్ళ సంతోష్ రెడ్డి, అక్బర్, మోటె స్వామి, జెల్ల శ్రీనాథం, ఏళ్ళ కన్నారెడ్డి, మహేష్, మోటె మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర శిక్ష ఉద్యోగులందర్నీ విద్యాశాఖలో విలీనం చేసి రెగ్యులర్ చేయాలి

- మెతుకు సైదులు
- టీఎస్‌యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి

నవతెలంగాణ - భువనగిరి



సమగ్ర శిక్ష అభియాన్ (ఎస్ఎస్ఏ)లో తక్కువ వేతనంతో కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్న ఉద్యోగులందరూ తమ సమస్యల పరిష్కారం కోసం తొమ్మిది రోజుల నుండి రిలే నిరాహార దీక్షలు చేస్తున్నారు ఈ దీక్ష శిబిరానికి తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి మెతుకు సైదులు హాజరై మాట్లాడుతూవారి న్యాయమైన డిమాండ్ల కోసం చేస్తున్నటువంటి రిలే నిరాహార దీక్షలకు టీఎస్ యూటీఎఫ్ పక్షాన సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నామన్నారు. సమగ్ర శిక్ష ఉద్యోగులందరినీ విద్యాశాఖలో విలీనం చేసి రెగ్యులరైజ్ చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో వీరితోపాటు టీఎస్ యుటిఎఫ్ జిల్లా కోశాధికారి ఇటికాల మల్లేశం, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ జి వి రమణారావు, సీనియర్ నాయకులు డివి ఋషిలి ,ఎస్ఎస్ఏ జేఏసీ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పాండరి, భాస్కర్, ఉద్యోగులు తిరుపతి, శ్రీహరి, విశ్వరూపం, సంగీత, సునీత, బాలయ్య జహంగీర్, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.



మరమ్మతులు మూన్నాళ్ల ముచ్చటే

ఆలేరుటౌన్:ఆలేరు పట్టణంలో శ్రీ కనకదుర్గ ఆలయం సమీపంలోని ప్రైవేట్ ట్రాక్ కింద పరిసర భాగం లో, చేపట్టిన రోడ్డు మరమ్మత పనులు మూన్నాళ్ళ ముచ్చటగానే మిగిలిపోయాయి. ఆలేరు పట్టణంలోని శ్రీ కనకదుర్గ ఆలయం నుండి, కులంపాక రోడ్డు వైపు , రైల్వే ట్రాక్ కింద భాగంలో రోడ్డు గుంతల మయంగా, అధ్వానంగా మారడంతో వాహనదారుల ఇబ్బందులు వర్ణనాతీతం. ఆలేరు పట్టణంలో పోచమ్మ గుడి నుండి, రైల్వే గేట్, వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయం వరకు ప్రజలకు, వాహనదారులకు ,పట్టణంలోని ఇరువైపుల వారికి ప్రధాన రోడ్డు కాగా పరమత్తుల కారణంగా మూసివేయడంతో రానాపురం రోడ్ ఆర్ఓవి నుండి పట్టణంలోని మెయిన్ రోడ్డు మీదుగా బచ్చన్నపేట సిద్దిపేట వెళ్లే వాహనదారులు, ప్రయాణికులు, ఆర్టీసీ బస్సులు, ఇతర వాహనాలు ఈ మార్గం గుండా వెళ్తుండడంతో అక్కా రోడ్డు లేక రోడ్డంతా గుంతల మయంగా మారింది. ఇటీవల మున్సిపల్ అధికారులు ఈ రోడ్డు మరమ్మతు చేయించినప్పటికీ, లారీలు ,బస్సులు, ఇతర వాహనాల రాకపోకలతో , ఇటీవల కురిసిన వర్షాలకు తిరిగి యధావిధిగా మారింది. గతంలో మరమ్మత్తు పనులు చేపట్టినప్పటికీ మూన్నాళ్ళ ముచ్చటగానే మిగిలిపోయింది. ఈ రోడ్డు గుండా నడిచే పాదాచారులకు సైతం ఇబ్బందిగా మారింది. వెంటనే రోడ్డు మరమ్మ తు పనులు చేపట్టాలని వాహనాదారులు పట్టణ ప్రజలు అధికారులను, ప్రజా ప్రతినిధులను కోరుతున్నారు.

టీచర్ల బదిలీలకు భారీగా దరఖాస్తులు

నవతెలంగాణ- నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన టీచర్ల బదిలీల ప్రక్రియకు భారీగా ధరఖాస్తులు వచ్చాయి. టీచర్ల బదిలీల ప్రక్రియలో పారదర్శకతను పాటించేందుకు ఉపాధ్యాయుల బదిలీ ప్రక్రియకు సంబంధించి ఆన్‌లైన్‌లో అధికారులు దరఖాస్తులు స్వీకరించారు. ఇదిలావుంటే.. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఇప్పటివరకు మొత్తం 9532 దరఖాస్తులు రాగా, అందులో కొత్తగా 660 అప్లికేషన్లు పెట్టుకున్నారు. నిజానికి టీచర్ల బదిలీల ప్రక్రియకు సంబంధించి జనవరిలోనే ఉపాధ్యాయులు దరఖాస్తు చేసుకున్నారు. ఒక్క నల్లగొండ జిల్లా నుంచి 4416 దరఖాస్తులు రాగా, ఇందులో కొత్త దరఖాస్తులు 324 ఉన్నాయి. ఇకపోతే సూర్యాపేట జిల్లాలో కొత్తగా 212 దరఖాస్తులు రాగా, మొత్తం 2856 దరఖాస్తులు అందాయి. యాదాద్రిభువనగిరి జిల్లాకు సంబంధించి కొత్తగా 124 అప్లికేషన్లు రాగా, మొత్తం 2260 దరఖాస్తులు అందాయి. వాస్తవానికి టీచర్ల బదిలీ ప్రక్రియలో ప్రతిసారి అవకతవకలు జరుగుతున్నాయనే ఆరోపణలు విన్పిస్తున్న నేపథ్యంలో ఈ ప్రక్రియపై ఆసాంతం ఉత్కంఠ నెలకొంది.

ఆమోదయోగ్యమైన స్థలంలో పంచాయతీ భవనం నిర్మించాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ మండలం జంకుతండలో నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణం అందరికీ ఆమోదయోగ్యమైన, అనుకూలమైన ప్రదేశంలో నిర్మించాలని గ్రామ వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు కోరారు. గురువారం పంచాయతీ భవన నిర్మాణ విషయమై ఎమ్మెల్యే భాస్కర్ రావును కలిసిన అనంతరం విలేకర్లతో మాట్లాడారు. ఎక్కడో మారుమూల , ఊరి చివరన పంచాయతి భవన నిర్మాణాన్ని తాము పూర్తిగా వ్యతిరేకిస్తున్నామన్నారు. సర్పంచ్ ఇష్టానుసారంగా , ప్రజల అభిప్రాయానికి భిన్నంగా నిర్మిస్తే సహించేది లేదని అన్నారు. గ్రామం మధ్యన అందరికీ ఆమోదయోగ్యమైన ప్రదేశంలో స్థలం ఇచ్చేందుకు దానావత్ బాల కుటుంబం ముందుకు వచ్చినప్పటికీ పంచాయతీ భవన నిర్మాణ విషయంలో ఉన్న అభ్యంతరమేమిటో గ్రామ ప్రజలకు వివరించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో వార్డు సభ్యులు కామిశెట్టి శ్రీనివాస్ ,రమేష్, గ్రామ పెద్దలు నగేష్,ఇబ్రహీం, సోమయ్య,మోతే శ్రీను,మల్లేష్, తిరుపతి నాయక్,భీమ్లా, దశరథ్,రాగ్య నాయక్,మహేందర్,రమేశ్, చిట్టిబాబు శివ,అంజి,అశోక్,సైదులు,రమేశ్, తదితరులున్నారు.



డిండి ఏ(ఉ)త్తిపోతలేనా!

ఏండ్లు గడుస్తున్నా ఈ ప్రాజెక్టుకు నీళ్లు ఎక్కడినుండి తేవాలనే విషయంలో పాలకులకు స్పష్టత లేదు.శ్రీశైలం సొరంగ మార్గం అంటూ కొంతకాలం.పాకాల-జూరాల అంటూ మరికొంత కాలం.రంగారెడ్డి-పాలమూరు అంటూ ఇంకొంత కాలం. నార్లాపూర్,ఏదుల,ఉల్పార బ్యారేజీ, గోదావరి,కృష్ణ నదుల నీళ్లు అంటూ ఐదు జీవోలు ఏడుసార్లు సర్వేలు చేసి రూ.12వందల కోట్లల ప్రజాధనాన్ని వృథా చేశారు.ప్రాజెక్టు డీపీఆర్ మారిందే తప్ప ఈ ప్రాజెక్టుకు చుక్క నీరు రాలేదు.కరువుతో అల్లాడుతున్న ఫ్లోరైడ్ ప్రాంత ప్రజల ఆత్మఘోష పాలకులకు పట్టాలడం లేదా అనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి.సాధారణ ఎన్నికలు సమీపిస్తుండడంతో ఈ ప్రాంత ప్రజలను మభ్య పెట్టేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి పాలమూరు-రంగారెడ్డి ట్రా యల్ రన్ అంటూ తెరమీదికి తెచ్చారు.

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

మునుగోడు,దేవరకొండ ప్రాంతాల ప్రజలు ఎదుర్కొంటున్న ఫ్లోరైడ్ సమస్య పరిష్కారానికి నిర్మించే డిండి ప్రాజెక్టు కట్టమీద కుర్చీ వేసుకొని కూర్చుని పూర్తి చేయిస్తానన్న ప్రస్తుత ముఖ్యమంత్రి చేసిన వాగ్దానం ఓట్ల కోసమేనా?అనే చర్చ జరుగుతుంది.కేసీఆర్ ముఖ్యమంత్రి అయ్యాక డిండి ప్రాజెక్టుకు అరకొర నిధులు కేటాయించడంతోపాటు ఉమ్మడి నల్లగొండ, రంగారెడ్డి,మహబూబ్ నగర్ జిల్లాలను ఎడారిగా మార్చేందుకు ఏపీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తీసుకువచ్చిన జీవో 23 ను సమర్థించడం పట్ల ఈ ప్రాంత ప్రజలు పలు అనుమానాలను వ్యక్తం చేస్తున్నారు.డిండి ఎత్తిపోతల ప్రాజెక్టు ఈ ప్రాంత ప్రజల భ్రమల ప్రాజెక్టుగానే మిగిలిపోనుందా అనే సందేశం వ్యక్తం చేస్తున్నారు.క్లోరైడ్ సమస్యతో బాధపడుతున్న మునుగోడు,దేవరకొండ నియోజకవర్గాల లతోపాటు అచ్చంపేట, కల్వకుర్తి నియోజకవర్గం లోని కొన్ని ప్రాంతాలకు కలిపి మొత్తం19 మండలాలకు చెందిన 3.41 లక్షల ఎకరాలకు సాగునీటితో పాటు తాగునీరు అందించేందుకు రూ.4 వేల కోట్లతో అప్పటి ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి డిండి ప్రాజెక్టుకు రూపకల్పన చేశారు.దిండి నుండి ఎగువ డిండి కి నీటిని తీసుకుపోవడానికి 2007లో జీవో నెం.159 ని జారీ చేశారు.సర్వే చేసేందుకు రూ.12 కోట్లు కేటాయించారు.2014లో జూరాల పాకాల ప్రాజెక్టు ద్వారా నీళు ఇస్తామని జీవో నెం.70ని జారీ చేశారు.సర్వే కోసం రూ.3.03 కోట్లు ఖర్చు చేశారు.ఎస్ఎల్బిసి టన్నల్ ద్వారా నీళ్ల రావని పనులు అలసత్వం అవుతాయని ఎత్తిపోతల ద్వారా నీళ్ల వస్తాయంటూ టిఆర్ఎస్ ప్రభుత్వం 2016లో జీవో నెం.81ని తీసుకొచ్చింది. సర్వే కోసం రూ.6 కోట్లు ఖర్చు చేశారు.ఇదే సంవత్సరం పాలమూరు-రంగారెడ్డి ద్వారా నీళ్ల తెస్తామంటూ మరో జీవో నెం.86 ను తీసుకొచ్చారు.సర్వే కోసం అని మరో 25 కోట్లు ఖర్చు చేశారు.సర్వే పనుల్లో స్పష్టత లేదని సాకుతో ఇదే జీవో నెం.806కు అనుసంధానంగా చేసిన సర్వేలో ఉల్పర ప్రాంతం,ఎదుల రిజర్వాయర్ నుంచి నీటిని తీసుకురావాలని ప్రతిపాదన చేశారు.ఇందుకు ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు 2018లో రూ.170 లక్షలు ఖర్చు చేశారు.డిండి ప్రాజెక్టు విస్తరణలో భాగంగా రాచకొండకు నీటిని తీసుకు రావడానికి 2018 లో జీవో నెం.496 ను తెచ్చారు.సర్వే కోసమని రూ.25 కోట్లు ఖర్చు చేశారు. ఇంతలోనే పాలమూరు-రంగారెడ్డి పోతల పథకం ద్వారా 2టీఎంసీల నీటిని కాకుండా ఒక టీఎంసీ కి కుదించారు.ఈ ప్రాజెక్ట్ కు ఎక్కడ నుండి నీటిని తీసుకురావాలన్నది ప్రశ్నార్థకం గా మారింది.ఇదిలా ఉంటే ఏపీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటరీ నీటి సామర్థ్యాన్ని 44 క్యూసెక్కుల నుంచి 80 వేల క్యూసెక్కులకు పెంచి శ్రీశైలం నుంచి రోజుకు 2టీఎంసీల నీటిని 30 రోజులపాటు దిగువ రాయలసీమ నుంచి ఎత్తిపోతలకు తీసుక పోయేందుకు జీవో నెం.23 ని తీసుకొచ్చారు.దీంతో దక్షిణ తెలంగాణ ప్రాంతం ఎడారిగా మారే పరిస్థితి నెలకొంది. వ్యతిరేకించాల్సిన తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ సమర్థించడం పట్ల ఈ ప్రాంత ప్రజలు డిండి ప్రాజెక్టు ఉత్తిపోతల ప్రాజెక్టు గానే మిగిలిపోనుందా అని అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

.సొరంగ మార్గం పనులు పూర్తి చేయాలి(తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బండ శ్రీశైలం)

మిగిలిపోయి ఉన్న 14 కి.మీ స్వరంగం మార్గం పనులను పూర్తి చేసేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన రూ.2000 కోట్లు కేటాయించాలి.చిత్తశుద్ధితో పనులు వేగవంతం చేయాలి. ట్రయల్ రన్ ఎన్నికల కోసం కాకుండా ఈ ప్రాంత ప్రజల బాబు కోసం ఉండాలి.70 శాతం పూర్తయిన గొట్టిముక్కల, సింగరాజుపల్లి, చింతపలి (లక్ష్మణపురం) ,చర్లగూడెం ప్రాజెక్టులను పూర్తి చేయాలి.గ్రావిటీ కాలువలు,కల్వర్టులు, బ్రిడ్జిలను త్వరితగతిన పూర్తి చేయాలి.



ధరల అదుపులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి

నవతెలంగాణ -నల్గొండ కలెక్టర్



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధిక ధరలను నియంత్రించడంలో ప్రభుత్వ రంగంలో ఖాళీలను భర్తీ చేసి నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించడంలో ఘోరంగా విఫలం చెందాయని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి విమర్శించారు. ఆ పార్టీ కేంద్ర పార్టీ పిలుపుమేరకు నల్లగొండలో స్థానిక సుభాష్ విగ్రహం నుండి పెద్ద గడియారం వరకు నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి నిత్యావసర వస్తువుల ధరలు, గ్యాస్ పెట్రోలు ధరలు సామాన్య ప్రజలకు అందుబాటులో లేకుండా పెరిగాయని అన్నారు. దీని ప్రభావం వలన ప్రజలు కొనలేని, తినలేని స్థితిలోకి నెట్టబడ్డారని అర్థాకలితో జీవిస్తున్నారని అన్నారు. దేశ సంపదను పెట్టుబడిదారులకు కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలను కారు చౌకగా అమ్మేస్తున్నారని వాటినుండి ప్రజల ను పక్కదారి పట్టించేందుకు కులం, మతం, ప్రాంతం పేరా అనేక అలజడలు సృష్టిస్తూ ప్రజల దృష్టి మరల్చే కుట్రలకు పాల్పడుతున్నారని అన్నారు. బీజేపీ ప్రభుత్వం ఇచ్చిన ఏ ఒక్క హామీ అమలు కాలేదని ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు నల్లధనం వెలికితీత ధరల నియంత్రణ అనే అంశాలు ఎక్కడ అమలు కాలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలైనా ఇండ్లు, ఇండ్ల స్థలాలు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు, మూడెకరాల భూమి ఇతర పథకాలు అర్హత ఉన్న ప్రజలందరికీ అందలేదని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం చెందుతున్నాయని అన్నారు. మరోపక్క కార్మికుల వేతనాల్లో కోత ఉపాధి హామీ పనులను నిధులు కేటాయించకపోవడం పట్టణ కేంద్రాలలో ఉపాధి పనులు కల్పించడం లేదని అన్నారు. ఉపాధి హామీ పనులకు అధిక నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ప్రజల సమస్యలను గాలికొదిలి సనాతన ధర్మం అంటూ ఇండియా భారత్ అంటూ మతం కులం వాటిపైనే కేంద్రీకరిస్తూ ఘర్షణలను ప్రోత్సహిస్తున్నారని అన్నారు. ప్రజలు ప్రజాతంత్ర వాదులు ఖండించాలని కోరారు. ఈ నిరసన కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున, సయ్యద్ హాశం, పట్టణ కార్యదర్శి ఎం డి. సలీం, జిల్లా కమిటీ సభ్యులు దండంపల్లి సత్తయ్య, తుమ్మల పద్మ ,గంజి మురళీధర్, మండల కార్యదర్శి నలపరాజు సైదులు, నాయకులు కుంభం కృష్ణారెడ్డి, అద్దంకి నరసింహ, నాయకులు గాదె నరసింహ, పాక లింగయ్య, సలివొజు సైదాచారి, జిల్లా అంజయ్య, కొండ వెంకన్న , రాము, మంజుల, బొల్లు రవీందర్, మారయ్య, రుద్రాక్ష యాదయ్య, మహబూబ్ అలీ, సాజిద్, తదితరులు పాల్గొన్నారు.

దాసరిగుడంలో డెంగ్యూ కలకలం..

- 21 పైగా కేసులు నమోదైనట్లు గ్రామస్తుల ఆందోళన
- నెల రోజుల నుంచి వేధిస్తున్న విష జ్వరాలు
- సమాచార సేకరణ
- గ్రామంలో పారిశుధ్య లోపమే శాపంగా మారింది అంటున్న గ్రామస్తులు
- తాత్కాలిక వైద్యంతో వైద్యాధికారుల సందర్శనలు

నవతెలంగాణ - నార్కట్‌పల్లి

మండల పరిధిలోని దాసరి గూడెం గ్రామంలో డెంగ్యూ, విష జ్వరాలు కలకలం లేపుతున్నాయి. కొత్తగా ఏర్పడిన గ్రామపంచాయతీ కావడంతో గ్రామంలో నిధుల కొరత వల్ల పారిశుద్ధ్యం అంతంత మాత్రంగా ఉండడంవల్ల గ్రామంలో మురికి కాలువలు చెత్తాచెదారం చెత్త కుప్పలు ప్రభావంతో నెల రోజుల నుంచి విష జ్వరాలు వస్తూ గ్రామ ప్రజలకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. ప్రతి ఇంట్లో కొడుకుకు తండ్రి, కుటుంబ సభ్యులకు రావడం వారు భయంతో ప్రయివేట్ ఆస్పత్రులకు పరుగులు తీయడం గ్రామంలో సహజంగా మారింది. ఇప్పటికే తీవ్ర జ్వరంతో బాధపడుతూ ఆ గ్రామానికి చెందిన బండ లింగస్వామి, హైదరాబాద్‌లోని ప్రయివేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. విష జ్వరాలతో బాధపడుతూ స్థానిక ఆర్ఎంపీలకు నల్లగొండలోని ప్రయివేట్ ఆసుపత్రులకు వెళుతూ ఇప్పటికే వేల రూపాయలు ఖర్చు పెట్టుకున్నట్లు గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

21 పైగా కేసులు నమోదైనట్లు గ్రామస్తుల ఆందోళన.

గ్రామానికి చెందిన పూల గాని లక్ష్మణ్, లక్ష్మమ్మ మిర్యాల దివ్య మిరియాల నాగరాజు, ఉప్పల వెంకటరెడ్డి, నంద్యాల మమత, ఉప్పల వసంత, తండ మణికంఠ, బండ లింగస్వామి, కొంపెల్లి సత్తమ్మ, దేవేంద్ర, లతోపాటు కొంతమంది కి వచ్చినట్లు గ్రామస్తులు పేర్కొంటున్నారు.

నెల రోజుల నుంచి వేధిస్తున్న విష జ్వరాలు



దాసరిగుడం గ్రామంలో గత నెల రోజులుగా చిన్న పెద్ద తేడా లేకుండా ప్రతి ఇంట్లో విష జ్వరాలు వంటి నొప్పులు వేధిస్తున్నాయని గ్రామస్తులు పేర్కొంటున్నారు. గ్రామంలో



ఇలాంటి పరిస్థితిపై అధికారులకు తెలియజేసినప్పటికీ చర్యలు తీసుకోవడం లేదని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

గ్రామంలో పారిశుధ్య లోపమే శాపంగా మారింది

దాసరి గూడెం గ్రామంలో పారిశుధ్య లోపంమే శాపంగా మారిందని జిల్లా మండల స్థాయి అధికారులు పట్టించుకోవడంలేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. విపరీతంగా దోమలు. పెరిగిపోయి జ్వరాలకు కారణమయ్యాయని గ్రామస్తులు న పేర్కొంటున్నారు. గ్రామంలో మురికి కాలువలు ఇతర గ్రామాల నుంచి తమ గ్రామానికి వచ్చే నీటితో ప్రమాదం పొంచి ఉందని గ్రామ చెప్తున్నారు. గ్రామపంచాయతీ పాలక సభ్యులు తాత్కాలికంగా దోమల మందును బ్లీచింగ్ పిచికారి చేసి చేతులు దులుపుకున్నారని పేర్కొంటున్నారు

వైద్యాధికారుల సందర్శనలు,తాత్కాలిక వైద్యంతో సరి

గ్రామంలో నెలరోజుల నుంచి ప్రతి ఇంట్లో సిగ్గారాలు వస్తున్నప్పటికీ వైద్యాధికారులు పట్టించుకోవడంలేదని కేవలం గ్రామానికి రావడం వివరాలు తెలుసుకోవడం, తాత్కాలికంగా మందులు ఇచ్చి సరిపెడుతున్నారు. తీవ్రంగా ఇబ్బంది పడుతున్న వారి గురించి పట్టించుకోవడంలేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

నియోజకవర్గంలో రోడ్ల నిర్మాణం కోసం
రూ.27.93 లక్షలు మంజూరు




నవతెలంగాణ-తిరుమలగిరి

తుంగతుర్తి నియోజకవర్గంలో 60 ఏళ్లుగా ఎటువంటి రోడ్డు నిర్మాణం లేని మారుముల గిరిజన తండాలు గ్రామాలకు నూతనంగా 27 కోట్ల 93 లక్షల రూపాయల నిధులు మంజూరయ్యాయని తుంగతుర్తి శాసనసభ్యులు గాదరి కిషోర్ కుమార్ తెలిపారు.బుధవారం అయిన మీడియాతో మాట్లాడుతూ మారుమూల గ్రామాలకు రోడ్ల నిర్మాణం కోసం నిధులను మంజూరు చేశామని తిరుమలగిరి మండలంలోని మర్రికుంటతండాకు రెండు కోట్ల పదిలక్షలు, కోక్యానాయక్ తండాకు 99లక్షలు,జలాలు పురం నుండి గుండ్లబండ తండాకు రెండు కోట్ల 25 లక్షలు, రాజనాయక్ తండా నుండి తుమ్మలకుంట తండాకు ఒక కోటి 25 లక్షలు, మామిడాల నుండి జత్యా తండా వరకు 65 లక్షల రూపాయల మంజూరయ్యాయని తెలిపారు. మద్దిరాల మండలంలోని చిన్న నెమల నుండి గుట్ట కింద తండా వరకు రెండు కోట్ల 30 లక్షలు, గోరంట్ల నుండి గుడి తండా రాజా నాయక్ తండ వరకు రెండు కోట్ల 90 లక్షలు, మద్దిరాల నుండి పోలుమల్ల వరకు ఐదు కోట్ల 60 లక్షలు, తుంగతుర్తి మండలం బండరామారం నుండి రామన్నగూడెం గుట్ట కింద తండా వరకు ఒక కోటి 25 లక్షలు, నేషనల్ హైవే 365 నుండి పలుగు బోర్డు తండా వరకు ఒక కోటి 35 లక్షలు మంజూరైనట్లు చెప్పారు. జాజిరెడ్డిగూడెం మండలంలో కాసర్లపాడు నుండి తూర్పు తండా వరకు రెండు కోట్ల పది లక్షలు, కొమ్మాల నుండి గణ్యా నాయక్ తండా వరకు 90 లక్షలు, నూతనకల్ మండలంలో బాటసింగారం నుండి అజ్మీరా తండ నుండి వరకు రెండు కోట్ల 88 లక్షలు,ఎర్రపహాడ్ నుండి మిర్యాల, మాచనపెల్లి వరకు ఆరుకోట్ల 40 లక్షల రూపాయలు,నాగారం మండలంలో పిచ్చిరెడ్డి తండా నుండి నాగారం ఎస్సీ కాలనీ వరకు ఒక కోటి 50 లక్షలు మంజురైనట్లు తెలిపారు.

23, 24వ తేదీల్లో మిర్యాలగూడలో చెవి, ముక్కు డాక్టర్ల రాష్ట్ర సదస్సు

నవతెలంగాణ-మిర్యాలగూడ

చెవి, ముక్కు గొంతు విభాగం డాక్టర్ల రాష్ట్రస్థాయి సదస్సు నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలో ఈనెల 23, 24వ తేదీలలో నిర్వహిస్తున్నట్టు అసోసియేషన్ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి డాక్టర్ శేఖర్‌రెడ్డి తెలిపారు.గురువారం సాయంత్రం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ డాక్టర్ల రాష్ట్ర సదస్సుకు తెలంగాణ శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి,మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతుభాస్కరరావును ఆహ్వానించినట్టు తెలిపారు. ప్రతి సంవత్సరం రాష్ట్ర సదస్సు రాష్ట్రంలోని వివిధ జిల్లా కేంద్రాలలో నిర్వహించడం జరిగిందని తొలిసారిగా మిర్యాలగూడ పట్టణంలో రాష్ట్ర సదస్సు నిర్వహించేందుకు ఏర్పాట్లు చురుకుగా సాగుతున్నాయి అన్నారు. తెలంగాణ ఏర్పాటైన తదుపరి హైదరాబాద్, మహబూబ్ నగర్, కరీంనగర్ ,నిజామాబాద్, వరంగల్ జిల్లాలలో రాష్ట్ర సదస్సు జరిగిందని తెలిపారు. రాష్ట్రంలోని 33 జిల్లాలు, వివిధ ప్రాంతాల నుండి సుమారు 500 మంది డాక్టర్లు హాజరుకానున్నట్లు తెలియజేశారు. సదస్సులో వైద్య రంగంలో నూతనంగా వచ్చే పరికరాలు ఆపరేషన్లు టెక్నాలజీ గురించి చర్చిస్తారు జూనియర్ డాక్టర్లకు కొత్త అంశాలను తెలుసుకోవడానికి వేదికగా ఇలాంటి కాన్ఫరెన్స్ లు ఉపయోగకరంగా ఉంటాయన్నారు. ఆయన వెంట డాక్టర్లు బసవపూర్ణ రావు, రాకేష్ వంశీ, గంగ వరప్రసాద్, ఇమ్మానియేల్ పాల్గొన్నారు.



శ్రీకృష్ణవేణి హై స్కూల్‌లో.. శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

నవతెలంగాణ - నార్కట్‌పల్లి

మండల పరిధిలోని ఎల్లారెడ్డిగూడెం గ్రామంలో గల శ్రీ కృష్ణవేణి హై స్కూల్లో శ్రీకృష్ణజన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా చిన్నారులు గోపిక, కృష్ణుల వేషధారణలో అలరించారు , ఉట్టి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కరస్పాండెంట్ మట్ట చెన్నయ్య గౌడ్ మాట్లాడుతూ గీతా సారాంశాన్ని బోధించినటువంటి కృష్ణుడు జీవన విధానాన్ని భగవద్గీతలో చక్కగా బోధించాడని , ధర్మం వైపు నిలబడాలని తెలియజేశారన్నారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ మట్ట సబితా గౌడ్ నరేందర్ రెడ్డి రాములు పర్వీన్ బేగం కోటేశ్వరి రమేష్ కృష్ణవేణి పల్లవి తదితరులు పాల్గొన్నారు .

వ్యర్థాలను నియత్రించకపోతే అనర్థం

- మున్సిపల్ కమిషనర్ కె.వి రమణాచారి

నవతెలంగాణ- నల్లగొండ కలెక్టరేట్

వ్యర్థాలను నియంత్రించకపోతే వాయు, జల కాలుష్యం ఏర్పడి పర్యావరణానికి ముప్పు వాటిల్లుతుందని మున్సిపల్ కమిషనర్ కెవి రమణ చారి తెలిపారు. ఇంటి నుంచి వచ్చే వ్యర్థాలను నియంత్రించి, వీధులలో, డ్రైన్లలో వేయకుండా మున్సిపల్ వాహనాలకు అంది ఇవ్వాలని పట్టణ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. గురువారం జిల్లా కేంద్రంలోని పానగల రోడ్ లో ఉన్న డంపింగ్ యార్డ్ ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నల్లగొండ పట్టణంలో ఉన్న సుమారు 55 వేల కుటుంబాల నుండి ప్రతిరోజు 96 వేల మెట్రిక్ టన్నుల చెత్త ఉత్పత్తి అవుతున్నట్లు తెలిపారు. నల్గొండ పట్టణంలో 106 వాహనాల నుండి చెత్త సేకరణ చేస్తున్నట్లు తెలిపారు. తడి, పొడి చెత్త రెండు డీఆర్సీ సెంటర్ల ద్వారా కంపోస్ట్ ఎరువుగా మారుతుందని పేర్కొన్నారు. చెత్త సేకరణ కోసం వాహనాల సిబ్బంది,



రీసెర్చ్ పార్కులో 35 మంది సిబ్బంది, మున్సిపల్ సూపర్వైజర్లు పనిచేస్తున్నట్టు వివరించారు. మున్సిపల్ శాఖకు ప్రజలు సహకారం అందించి పట్టణ అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషన్ తో పాటు మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ సయ్యద్ ముసబ్ అహ్మద్, మున్సిపల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాములు, మున్సిపల్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అశోక్, మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ దిలీప్, సానిటరీ ఇన్స్పెక్టర్ నాగరాజ్, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీలో నిర్లక్ష్యం..

నవ తెలంగాణ -నార్కట్ పల్లి

ఉపాధి హామీ చట్టం అమలులో టెక్నికల్ అసిస్టెంట్లు కంప్యూటర్ ఆపరేటర్లు ఇంజనీరు నిర్లక్ష్యంగా వ్యవహరించారని టెక్నికల్ అసిస్టెంట్లు రూ.26,500,ఈసీ 6 వేలు, కంప్యూటర్ ఆపరేటర్లు 8231 ఫీనాల్టీ చెల్లించాలని సామాజిక తనిఖీ లో అధికారులు ఆదేశాలు జారీ చేశారు. గురువారం స్థానిక మండలం పరిషత్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన మహాత్మా గాంధీ ఉపాధి హామీ చట్టం13వ సామాజిక తనిఖీ ప్రజావేదిక లో పలు ఆసక్తికరమైన విషయాలు వెల్లడయ్యాయి. మండలంలో ఉన్న 29 గ్రామపంచాయతీలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం యొక్క 13వ విడత సామాజిక తనిఖీలో భాగంగా 1.12.2020 నుండి 31.03.2023 పీరియడ్‌లో చేపట్టిన దినసరి కూలి , నిర్మాణం వంటి చేపట్టిన పనుల పై ఎస్ఆర్ పి గంగరాజు ఆధ్వర్యంలో ఈ సామాజిక తనిఖీలు నిర్వహించారు. తనిఖీ లో ఎక్కువ శాతంలో నాటిన మొక్కలను సంరక్షించడంలో సిబ్బంది నిర్లక్ష్యం కనబర్చినట్లు తనిఖీ బృందం నిర్ధారించింది. సుమారు రెండున్నర సంవత్సరాల పీరియడ్ లో రూ.10,54,18,436 ల పనులు జరుపగా ఫీల్డ్ అసిస్టెంట్, టీపీ ల నిర్లక్ష్యం వైఖరికి హరితహారం లో నాటిన మొక్కలకు రక్షణ కల్పించలేక పోయారు. కొన్ని చోట్ల చేయని పనులకు చెల్లింపులు జరిపినట్లు తనిఖీ బృందం గుర్తించారు. సామాజిక తనిఖీలు వివరాలు వెల్లడించని పంచాయతీరాజ్ శాఖ. అటవీ శాఖ అధికారులు గ్రామాలలో అటవీ శాఖ ఆధ్వర్యంలో 13 లక్షల విలువగల నిర్వహిస్తున్న నర్సరీ సంబంధిత వివరాలు, ఆదేవిధంగా పంచాయతీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో చేయబడిన మూడు కోట్ల 95 లక్షల పనుల వివరాలు, సంబంధిత ఆధారాలను తనిఖీ బృందం కు అందజేయక పోవడం వారి నిర్లక్ష్యధోరణికి అద్దం పట్టినట్లు కనబడుతుంది.

ఉపాధి హామీ పథకంను వ్యవసాయానికి అనుసంధానం చేయాలి : జెడ్పీ చైర్మెన్ బండా

ఉపాధి హామీ చట్టంను ప్రస్తుతం ఉన్న పరిస్థితిలకు అనుకూలంగా వ్యవసాయ రంగానికి అనుసంధానం చేసినట్లయితే వ్యవసాయ రంగానికి లాభం చేకూరుతుందని జిల్లా పరిషత్ చైర్మన్ బండా నరేందర్ రెడ్డి అన్నారు. గురువారం స్థానిక మండలం పరిషత్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం 13వ సామాజిక తనిఖీ ప్రజావేదిక కార్యక్రమం కు ముఖ్య అతిథిగా విచ్చేసి ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ శాఖ చైర్మన్ రేగట్టే మల్లికార్జునరెడ్డి, స్థానిక ఎంపీపీ సూది రెడ్డి నరేందర్ రెడ్డి, ఎంపీటీసీలు బుల్లెంల ముత్తయ్య, గ్రామ సర్పంచులు,డి ఆర్ డి ఏ అడిషనల్ పి డి శైలజ, అంబుడ్స్ మెన్ గౌరీ, ఎస్ టీ ఎం అజయ్ కుమార్,, ఏ పి డి ఉపేందర్ రెడ్డి, ఎంపీడీఓ యాదగిరి గౌడ్, ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో యాదయ్యలు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
5
ఎలక్షన్ టాక్
శుక్రవారం | సెప్టెంబర్ 08,2023 | www.navatelangana.com

లక్ష్మమ్మ కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-పెన్‌పహాడ్



మండలపరిధిలో అన్నారం ఎస్ మాజీ సర్పంచ్, సీపీఐ(ఎం) నాయకులు ధనియకుల గురవయ్య సతీమణి ధనియాకుల లక్ష్మమ్మ ఇటీవల మరణించగా వారి కుటుంబాన్ని బీఆర్ఎస్ జిల్లా నాయకులు తూముల ఇంద్రసేనారావు, మాజీ మండల అధ్యక్షులు మిర్యాల వెంకటేశ్వర్లు, బీజేపీ నాయకులు సంకినేని అరుణ్ రావు పరామర్శించారు.మృతురాలి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమములో బిజెపి యువమోర్చా జిల్లా అధ్యక్షుడు కట్కూరి కార్తీక్ రెడ్డి, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి సలిగంటి వీరేంద్ర, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి మధు, నాయకులు నారబోయిన అప్పయ్య, జిల్లా నాయకులు సంద్యాల సైదులు, అగ్రురి శివమండల కోఆప్షన్ సభ్యుడు రఫీ, ఒగ్గు గోపి, అధ్యక్షుడు బొల్లెద్దు వినోద్, నకిరేకంటి మైసయ్య పాల్గొన్నారు.

గురుకులాల్లో పనిచేసే నాన్ టీచింగ్ సిబ్బందికి పీఆర్సీ అమలు చేయాలి

నవతెలంగాణ-హుజూర్‌నగర్

రాష్ట్రంలో వివిధ గురుకులాల్లో మైనార్టీ, ఎస్సీ, ఎస్టీ, బీసీ గురుకులల్లో పనిచేస్తున్న నాన్ టీచింగ్ సిబ్బందికి పీఆర్సీ అమలు చేయాలని కోరుతూ గురువారం టీపీసీసీ జాయింట్ సెక్రెటరీ ఎండి.అజీజ్‌పాషా కలెక్టర్‌కు, కేసీఆర్‌కు వినతిపత్రాలు పంపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా వేలమంది నాన్ టీచింగ్ సిబ్బంది గురుకులాల్లో పనిచేస్తున్నారని, వారికి రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా పీఆర్సీ అమలు చేయకపోవడంతో అతి తక్కువ వేతనాలతోపనిచేస్తున్నారని, దీంతో వాళ్ళ కుటుంబానిన పోషించుకోవడం కష్టంగా మారిందన్నారు.పెరుగుతున్న నిత్యావసర ధరలకు అనుగుణంగా వారి వేతనాలను పెంచాలన్నారు.వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సమ్మెట సుబ్బరాజు, కోలా మట్టయ్య, జక్కుల మల్లయ్య, దొంతగాని జగన్, ఎం.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో గ్రూపు పోరు

విభేదాలు వీడుతాం... ఐక్యంగా సాగుతాం... అధిష్టాన నిర్ణయానికి కట్టుబడి ఉంటాం..... ఎవరికి టికెట్ ఇచ్చినా గెలిపించుకుంటాం.. కేసీఆర్ ను గద్దె దించడమే మా లక్ష్యం... అంటూ ఒకవైపు అగ్ర నాయకులు ప్రకటిస్తుంటే మరోవైపు దేవరకొండ నియోజకవర్గం లో కాంగ్రెస్ నాయకుల తీరు ఎవరికి వారే యమునా తీరే అన్న చందంగా సాగుతుంది. టికెట్ తనకే వస్తుందని ముందుకు సాగుతున్న నాయకులు తలా ఒక దారిని ఎంచుకొని క్షేత్రస్థాయి కార్యకర్తలను అయోమయానికి గురి చేస్తున్నారు.

- ఎవరికి వారుగా హాత్ సే హాత్ జూడో ర్యాలీ
- కార్యకర్తలలో అయోమయం, గందరగోళం

నవతెలంగాణ దేవరకొండ

నియోజకవర్గంలో కాంగ్రెస్ కు బలం ఉన్నప్పటికీ ఫలితం సున్నా అన్న రీతిలో మారిపోయింది. 2018 ఎన్నికల నాటి నుంచి నేటికీ నియోజకవర్గం లో వర్గ పోరు కొనసాగుతూనే ఉంది. ఎన్నికలు సమీపిస్తుండడంతో టికెట్ కోసం పది మంది దరఖాస్తు చేసుకున్నప్పటికీ వర్గ పోరు మాత్రం ఇద్దరి మధ్యనే కొనసాగుతుంది. మాజీ ఎమ్మెల్యే పిసిసి ప్రధాన కార్యదర్శి నేనావత్ బాలు నాయక్, కు క్షేత్రస్థాయిలో కార్యకర్తల బలం ఉంది. టికెట్ బాలునాయక్ వస్తుందన్న ధీమాతో కార్యకర్తలు ఉత్సాహంతో ఉన్నప్పటికీ వర్గ పోరు బాలునాయక్ కు తలనొప్పిగా మారింది. టికెట్ కోసం దరఖాస్తు చేసుకున్న నేనావత్ కిషన్ నాయక్, కేతావత్ బిలియా నాయక్ ,వర్త్య రమేష్ నాయక్, డాక్టర్ రవి నాయక్, రమావత్ జగన్ లాల్ కు నియోజకవర్గంలో కొంత పట్టుంది. దీంతో వారు టికెట్ ఆశిస్తున్నారు. స్క్రీనింగ్ కమిటీ, రాష్ట్ర నాయకత్వం సర్వే ఆధారంగా నియోజకవర్గంలో ముగ్గురు పేర్లను సూచించినట్లు సమాచారం. మాకు టికెట్ రాకున్నా తాము సూచించిన అభ్యర్థికి టికెట్ ఇవ్వాలని బాలు నాయక్ కు వ్యతిరేకంగా అధిష్టానానికి సూచించినట్లు విశ్వసనీయ సమాచారం. దీంతో నేనావత్ కిషన్ నాయక్, బిలియా నాయక్ ,వడ్త్యా రమేష్ నాయక్, డాక్టర్ రవి నాయక్, రమావత్ జగన్ లాలు, ఒక వర్గంగా ఏర్పడి కిషన్ నాయక్ మద్దతు ఇస్తున్నట్లు నియోజకవర్గ ప్రజల్లో చర్చ వినిపిస్తుంది. బాలు నాయక్ ,కిషన్ నాయక్ పై రాష్ట్ర అధిష్టానంల కొంత అసంతృప్తి వల్ల వడ్త్యా రమేష్ నాయక్ టికెట్ రావచనని ప్రజలలో చర్చ జరుగుతుంది. కానీ తనకే టికెట్ వస్తుందని బాలు నాయక్ మరోపక్క కిషన్ నాయక్ ది మా వ్యక్తం చేస్తూ తమ కార్యకర్తలను ఉత్సాహపరుస్తూ వేరువేరుగా కార్యక్రమాలు చేస్తున్నారు. దీనిలో భాగంగా అధిష్టానం ఇచ్చిన పిలుపుమేరకు గురువారం రాహుల్ గాంధీ భారత్ జూడో యాత్ర సంవత్సర కాలం పూర్తి అయిన సందర్భంగా బాలు నాయక్ ఆధ్వర్యంలో హాత్ సే హాత్ జో డో ర్యాలీ నిర్వహించారు. స్థానిక బీటీ నుండి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించి ప్రధాన రహదారిపై కాంగ్రెస్ కార్యకర్తలు మానవహారం నిర్వహించారు. అనంతరం స్థానిక అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. మధ్యాహ్నం నేనావత్ కిషన్ నాయక్ ఆధ్వర్యంలో హాత్ సే హాత్ జో డో ర్యాలీ నిర్వహించారు. కాంగ్రెస్ కార్యకర్తలలో గందరగోళం నెలకొంది. కార్యకర్తలు సైతం వర్గాలుగా విడిపోయి తమ నాయకులు టికెట్ వస్తుందని, గెలుస్తాడని, ధీమాతో కొంతమంది కార్యకర్తలు ఆశతో ఎదురుచూస్తున్నారు. గెలుపు సంగతి ఏమో కానీ టికెట్ వస్తే గెలిచినట్లే అన్న ధీమాతో కార్యకర్తలు ఎదురుచూస్తున్నారు.



జయహో వేముల వీంశం అన్న పేరిట హల్ చల్

- సామాజిక మాధ్యమాలలో 17 న చలో హైదరాబాద్ అంటూ పోస్టులు

నవతెలంగాణ -నకిరేకల్

నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే, ఉద్దీపన చైర్మన్ వేముల వీరేశం పేరిట జయహో వేముల వీరేశం అన్న అంటూ సామాజిక మాధ్యమాలలో పోస్టులు హల్ చల్ చేస్తున్నాయి. ఇటీవల బీఆర్ఎస్ పార్టీ ప్రకటించిన టికెట్ల రేసులో నకిరేకల్ నుండి వేముల వీరేశం కు టికెట్ దక్కలేదు. దీంతో నియోజకవర్గస్థాయిలో ఆత్మీయ సమ్మేళన నిర్వహించిన వేముల వీరేశం అదే సమావేశంలో బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. చాలా కాలంగా వేముల వీరేశం కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు ఊహగానాలు ఉన్నా ఎప్పుడైతే బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేశాడో ఇక అప్పటినుండి వేముల వీరేశం కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు ఊహగానాలు ఊపందుకున్నాయి. వీరేశం కాంగ్రెస్ పార్టీలో చేరితే బిఆర్ఎస్ అభ్యర్థి చిరుమర్తి లింగయ్యకు పోటాపోటీగా ఉంటుందని కాంగ్రెస్ శ్రేణులు కూడా భావిస్తున్నట్లు తెలుస్తుంది.

వీరేశం కాంగ్రెస్ పార్టీలో అదిగో చేరుతున్నారంటే... ఇదిగో చేరుతున్నాడంటూ ఊహగానాలు వినవచ్చాయి కానీ ఇదే జిల్లాకు చెందిన ఓ పెద్ద నేత వేముల వీరేశం రాకను అడ్డుకున్నట్లు తెలుస్తుంది. కానీ కేంద్ర, రాష్ట్రస్థాయిలో చర్చలు సాగించిన వీరేశం వాటిలో పలప్రదమై నకిరేకల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ టికెట్ ను సాధించుకుంటున్నట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది. జిల్లాకు చెందిన ఆ పెద్ద నేత సైతం వీరేశం రాకను స్వాగతిస్తున్నట్లు తెలుస్తుంది. ఈ తరుణంలోనే సామాజిక మాధ్యమంలో వేముల వీరేశం పేరుతో పోస్టింగ్ లను జోరుగా ఆయా గ్రూపులలో ఫార్వర్డ్ చేస్తున్నారు.



ఇదిలా ఉండగా గురువారం సామాజిక మాధ్యమాలలో వేముల వీరేశం సెప్టెంబర్ 17న చలో హైదరాబాద్ అంటూ పోస్టులు గుప్పుమన్నాయి. ఈ పోస్టులు నకిరేకల్, నల్లగొండ నియోజకవర్గ కాంగ్రెస్ గ్రూపులలో హల్ చల్ చేస్తున్నాయి. ఇదే పోస్టులో మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం తో పాటు టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి, భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి తోపాటు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, ఖర్గే, టీపీసీసీ మాజీ అధ్యక్షుడు ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఫోటోలు సైతం వైరల్ అయ్యాయి. అదే పోస్టులో ప్రజల కోసం వచ్చాడు.. పరిపాలన కోసం కాదు.. ఆశయంతో వచ్చాడు.. ఆశతో కాదు.. ఆలోచనతో మాట్లాడుతాడు.. ఆవేశంతో కాదు.. సమస్యలు ఎక్కడ ఉన్నా వాటి తీర్చడానికి వచ్చిన మంచి మనసున్న, దమ్మున్న, ఆలోచన ఉన్న మా నాయకుడు అంటూ పోస్టింగు వైరల్ అయింది. ఇప్పటివరకు కాంగ్రెస్ పార్టీలో చేరిక తేదీలు పలుమార్లు మారినా... ఇక వీరేశం కాంగ్రెస్ పార్టీలో చేరడం ఖాయమంటూ నకిరేకల్ నియోజకవర్గంలో పలువురు చర్చించుకుంటున్నారు.

వేముల వీరేశం మాకొద్దు
కాంగ్రెస్ టికెట్ ఆశావాహుల తీర్మానం

నవతెలంగాణ -నకిరేకల్



నకిరేకల్ నియోజకవర్గంలో ఏం జరుగుతుంది... కాంగ్రెస్ నాయకులను, కార్యకర్తలను అయోమయానికి గురిచేస్తున్న అధిష్టానం తీరు మారాలి. టికెట్ రాని బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేకు కాంగ్రెస్ పార్టీలో టికెట్ వస్తుందంటూ చేస్తున్న ప్రచారంతో పార్టీ మరింత కకావికలమయ్యే పరిస్థితి ఉందంటూ నకిరేకల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ టికెట్ ను ఆశించి దరఖాస్తు చేసుకున్న 18 మంది అభ్యర్థులు తమ ఆవేదనను వెళ్లగక్కారు. గురువారం స్థానిక శకుంతల ఫంక్షన్ హాల్ లో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గస్థాయి ముఖ్య నాయకుల సమావేశంనిర్వహించారు.. ఈ సమావేశంలో టికెట్ ఆశావాహులు మాట్లాడుతూ టికెట్ కోసం దరఖాస్తు చేసుకున్న 18 మందిలో టిక్కెట్ ను ఎవరికిచ్చినా సంఘటితంగా ఉండి గెలిపించుకునేందుకు కృషి చేస్తామన్నారు. కానీ మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం కు ఎట్టి పరిస్థితుల్లోనూ టికెట్ ఇవ్వద్దని, ఒకవేళ ఇచ్చినా మేం సహకరించమని భువనగిరి పార్లమెంటు నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు శ్రీనివాస్ మానే ముందు తమ ఆవేదనను వెలిబుచ్చారు. ఈ సందర్భంగా మానే మాట్లాడుతూ నియోజకవర్గంలో బూత్ కమిటీలను పటిష్టం చేసి రానున్న ఎన్నికల్లో పార్టీ అధికారంలోకి వచ్చేందుకు కృషి చేయాలని కోరారు. కర్ణాటక తరహాలో తెలంగాణ రాష్ట్రంలో ఈనెల 17న హైదరాబాద్ లో జరిగే సమావేశంలో ఐదు గ్యారెంటీ స్కీములను ప్రకటించనున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి వారిని చైతన్యం చేసి రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసే విధంగా చూడాలన్నారు. ఈ సమావేశంలో డిసిసి అధ్యక్షుడు శంకర్ నాయక్, టిపిసిసి ఉపాధ్యక్షులు డాక్టర్ చెరుకు సుధాకర్, టిపిసిసి అధికార ప్రతినిధి కొండేటి మల్లయ్య, టిపిసిసి రాష్ట్ర మాజీ కార్యనిర్వాహక కార్యదర్శి దైద రవీందర్, నాయకులు నలగాటి ప్రసన్న రాజ్, చామల కిరణ్ కుమార్ రెడ్డి, నకరికంటి ఏసుపాదం, చామల శ్రీనివాస్, బోళ్ళ వెంకట్ రెడ్డి, బత్తుల ఊ షయ్య, సుంకర బోయిన నరసింహ, యాస కరుణాకర్ రెడ్డి, గాజుల సుకన్య, పన్నాల రంగమ్మ రాఘవరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కాన్వాయ్‌లో వెళ్తూ..
కష్టాలను గమనిస్తూ...

- చర్మకారులతో భేటీ అయిన మంత్రి జగదీశ్‌రెడ్డి
- చర్మకారుల అభివృద్ధికి ప్రణాళిక తయారు చేయాలని అధికారులకు ఆదేశం
- ఫుట్ పాత్‌లకు చెక్... చర్మకారుల కోసం నూతన స్టాల్స్, అధునాతన పరికరాలు

నవతెలంగాణ-సూర్యాపేట



నాయకుడు అంటే ప్రజలతో నడుస్తూ.. వారి బాగోగులు ఆరా తీస్తూ.. సమస్యలను పరిష్కరిస్తూ.. వారికి అండగా ఉండాలి. జనాలకు ఏదైనా సమస్య వస్తే.. మా నాయకుడు ఉన్నాడు.. మాకేం కష్టం వచ్చినా ఆదుకుంటాడు అనే ధైర్యం కలిగించాలి.అప్పుడు అతడు సమర్థవంతమైన నాయకుడిగా గుర్తింపు తెచ్చుకోవడమే కాక ప్రజల గుండెల్లో నిలిచిపోతాడు.కాగా రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి ముఖ్యమంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి విషయంలో ఈ మాటలు అక్షరసత్యం గా నిలుస్తున్నాయి.నిత్యం పేద, బడుగు, బలహీన వర్గాల వారి అభివృద్ధి కోసం నిత్యం పరితపించే మంత్రి జగదీష్ రెడ్డి తమ కులవృత్తి ని వదలకుండా ఫుట్ పాత్‌పై చెప్పులు కుట్టే వారి కష్టాలను చూసి చలించి పోయారు.. కాన్వాయ్ లో వెలుతున్న క్రమం లో నిత్యం ఫుట్ పాత్ పై చెప్పులు కుట్టే చర్మకారులు వర్షానికి తడుస్తూ,ఎండ కు ఎండుతూ పడుతున్న ఇబ్బందులను గమనించారు. వారి కష్టాలకు ఫుల్ స్టాప్ పెట్టాలని సంకల్పించి మరోసారి తన మంచి మనసు ను చాటుకున్నాడు.

సూర్యాపేట పట్టణంలో చెప్పులు కుట్టే వారి వివరాలతో పాటు వారితో సమావేశం ఏర్పాటు చేయాలని అధికార యంత్రాంగాన్ని ఆదేశించారు. మంత్రి ఆదేశాల ప్రకారం పట్టణం లో 40 మంది వరకు అనాదిగా వస్తున్న తమ కుల వృత్తి అయిన చర్మకార వృత్తిలో ఉన్నారని వారంతా పట్టణాన్ని విభజించుకుని, ఫుట్‌పాత్‌ల పైనే తమ వృత్తిని కొనసాగిన్నారని అధికారులు నివేదిక ఇచ్చారు.ఈ క్రమంలో మంత్రి వారందరినీ నేరుగా కలెక్టర్ కార్యాలయానికి పిలిపించారు.జిల్లా కలెక్టర్ వెంకట్రావ్, మున్సిపల్ కమిషన్ రామానుజుల రెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ అధికారి దయానంద రాణి సమక్షంలో ఒక్కొక్కరిగా వారిని పలకరిస్తూ సవివరంగా కుటుంబ పరిస్థితుల పై ఆరా తీశారు. వచ్చే డబ్బులు కొద్దిపాటివైనా కుల వృత్తులను కాపాడుకోవడానికి చర్మకారులు పడుతున్న ఇబ్బందులకు మంత్రి జగదీష్ రెడ్డి చలించి పోయారు. ఎండకు ఎండుతూ, వాన కు తడుస్తూ వృత్తి పై ప్రేమను చాటుతున్న చర్మకారులకు హ్యాట్సాఫ్ చెప్పారు.తమ వంతు ప్రోత్సహంగా ఫుట్ పాత్‌లకు చెక్ పెట్టి చర్మకారులు గౌరవంగా తమ వృత్తి ని కొనసాగించుకోవడానికి రూ.10లక్షల వ్యయంతో స్టాల్స్, అదునాతన పరికరాలు అందజేస్తామని హామీ ఇచ్చారు. ఈ మేరకు వాటిని యుద్ధ ప్రాతిపదికన సమకూర్చి చర్మకారులకు అందజేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. మంత్రి హామీతో అతిత్వరలో చర్మకారుల జీవితాలలో నూతన వెలుగులు రానున్నాయి.అడుగనిదే అమ్మయినా అన్నం పెట్టదని, తమ బాధను చూసి.. గోడు విని మంత్రి జగదీశ్‌రెడ్డి సాయం చేశారని.. ఆయనకు జీవితాంతం రుణపడి ఉంటామని చర్మకారులు మంత్రికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపు ఖాయం



నవతెలంగాణ-దేవరకొండ

అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ గెలుపు ఖాయమని దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్రకుమార్ ఆశాభావం వ్యక్తం చేశారు.గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కొండమల్లేపల్లి మండలం జేత్యాతండాకు చెందిన కాంగ్రెస్ నుంచి 100మంది శాసన సభ్యులు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు.బీఆర్ఎస్‌లో చేరిన వారికి గులాబీ కండువాలను కప్పి ఎమ్మెల్యే పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ బీఆర్ఎస్ సర్కార్ చేపడుతున్న ప్రజా సంక్షేమ పథకాలు, రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధికి ఆకర్షితులై ఇతర పార్టీలకు చెందిన నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో గులాబీ తీర్థం పుచ్చుకుంటున్నారన్నారు.ప్రతికార్యకర్త కుటుంబానికి గులాబీ పార్టీ అండగా నిలుస్తున్నదని భరోసా ఇచ్చారు.పేద ప్రజలకు అండగా బీఆర్ఎస్ ప్రభుత్వం ఉంటుందన్నారు. తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చిన ఘనత బిఆర్ఎస్ పార్టీ దే అన్నారు. ఈ కార్యక్రమంలో పసునూరి యుగంధర్‌రెడ్డి, రైతుబంధు మండలఅధ్యక్షుడు కేసాని లింగారెడ్డి, రమావత్ దస్రునాయక్,మాజీ ఎంపీపీ మేకల శ్రీనివాస్‌యాదవ్, తులిసిరామ్, నేనావత్ భద్రునాయక్,వేముల రాజు,బొడ్డుపల్లి కృష్ణ,తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం

నవతెలంగాణ-మిర్యాలగూడ

రానున్న మూడు నెలల్లోపు కేంద్ర, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని కాంగ్రెస్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు.రాహుల్ జూడో యాత్ర చేసి సంవత్సరకాలం పూర్తి చేసుకున్న సందర్భంగా ఏఐసిసి పిలుపుమేరకు గురువారం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక హనుమాన్ పేట ఫ్లైఓవర్ బ్రిడ్జి నుండి ఈదులగూడెం చౌరస్తా వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు రాబోయే ఎన్నికల్లో ప్రజలు ఓడించి బుద్ధి చెప్తారన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని త్వరలోనే ప్రజా సంక్షేమం అమలు కాబోతున్నదని చెప్పారు.ఈ కార్యక్రమంలో వేములపల్లి ఎంపీపీ సునీత కృపయ్య,టీపీసీసీ సభ్యులు చిరుమర్తి కృష్ణయ్య పగిడి రామలింగంయాదవ్, డిసిసి ప్రధాన కార్యదర్శి చిలుకూరి బాలు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పొదిలి శ్రీనివాస్ తమ్మడబోయిన అర్జున్ కౌన్సిలర్లు దేశి శేఖర్ రెడ్డి గంధం రామకృష్ణ క్రికెటర్ జానీ, షాహీన్ మొయిజ్, ఎంపీటీసీలు బెజ్జం సాయి, ఇజ్రాయిల్, సర్పంచులు బంటు కిరణ్ అంజిరెడ్డి యువజన కాంగ్రెస్ నాయకులు ఆజార్, సిద్దు నాయక్, నాయకులు పాతూరి ప్రసాద్, గోదాల జానకి రామ్ రెడ్డి, కోడి రెక్క ఇంద్ర కుమార్, అంజి, బంటు కిషన్ నాయక్, సారెడ్డి శంకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛందగా బీఆర్ఎస్‌లో చేరికలు

- డీసీసీబీచైర్మెన్ గొంగిడి మహేందర్ రెడ్డి

నవతెలంగాణ -యాదగిరిగుట్ట



ఆలేరు నియోజకవర్గంలోని వివిధ మండలాల నుండి వివిధ పార్టీల నాయకులు స్వచ్ఛందంగా బీఆర్ఎస్ లో చేరుతున్నారని డీసీసీబీచైర్మెన్; టెస్కాబ్ వైస్ చైర్మెన్ గొంగిడి మహేందర్‌రెడ్డి తెలిపారు. గురువారం పట్టణంలోని ఆయన నివాసంలో ఆలేరు మండలం మాటూరు ,తూర్పు గూడెం,యాదగిరిగుట్ట మండలం రామజిపేట ,మోటకొండూరు మండలం పిట్టలగూడెం నుండి బీజేపీ కాంగ్రెస్ పార్టీలకు చెందిన సుమారు 500 మంది బీఆర్ఎస్‌లో చేరారు.ఈ సందర్భంగా వారికి ఆయన కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.గత కొన్ని నెలల నుండి సుమారు 80 గ్రాముల నుండి వివిధ పర్యాయాలుగా తొమ్మిది వేల మంది బీఆర్ఎస్‌లో చేరారన్నారు.ఇంకా 18 గ్రామాల నుండి సిద్ధంగా ఉన్నారని వివరించారు. కేసీఆర్ చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై పార్టీలోకి వస్తున్నారని తెలిపారు. చేరిన వారిలో బిజెపి నుండి బైరపాక ఉప్పలయ్య ,జంపాల శ్రీను ,బైరపాక కృష్ణ కోరుకొప్పుల మనోహర్ ,కాంగ్రెస్ నుండి అందే నరేష్ ,అందే నర్సింగ్ రావు ,పెరుమళ్ళ ముత్యాలు ,విజయ్ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ గడ్డమీది రవీందర్ గౌడ్,మదర్ డెయిరీ చైర్మెన్ శ్రీకర్ రెడ్డి, మోట కొండూరుఎంపీపీ పైళ్ళ ఇందిరా సత్యనారాయణరెడ్డి ,జడ్పిటిసి పల్లా వెంకటరెడ్డి ,వైస్ ఎంపీపీ ఇల్లందుల మల్లేష్ గౌడ్ ,మండల పార్టీ అధ్యక్షులు బొట్ల యాదగిరి ,గంగుల శ్రీనివాస్ ,సర్పంచులు శ్రీశైలం ,ఎగిడి ఎట్టమ్మ,మొగిలిపాక తిరుమల రమేష్,స్వప్న స్కైలాబ్ రెడ్డి ,నాయకులు స్వామి గౌడ్ ,సిహెచ్ శ్రీధర్ రెడ్డి ,తమ్మలి ఆశయ, ఎం రామచందర్ పాల్గొన్నారు .

ప్రతి కార్యకర్తా కష్టపడితే కాంగ్రెస్ దే విజయం

- కార్యకర్తలే పార్టీకి బలం
- కర్ణాటక శాసనసభ్యులు భువనగిరి పార్లమెంటు పరిశీలకులు మన్నె శ్రీనివాసన్

నవతెలంగాణ- మునుగోడు



కాంగ్రెస్ పార్టీ ప్రతి కార్యకర్తా గ్రామస్థాయి నుండి మండల స్థాయి వరకు రోజు రెండు గంటల పాటు మూడు నెలలు కష్టపడితే కర్ణాటక రాష్ట్రంలో తరహాలో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని కర్ణాటక శాసనసభ్యులు భువనగిరి పార్లమెంటు పరిశీలకుడు మాన్నే శ్రీనివాసన్ కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు.గురువారం మండలంలోని కొంపల్లి గ్రామంలో మునుగోడు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి కర్ణాటక ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ. రాష్ట్రంలో బిఆర్ఎస్ , కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు తెలియజేపరచాలని అన్నారు పార్టీకి గ్రామస్థాయి కార్యకర్తలే బలమని వారి యొక్క కృషితోనే పార్టీ మరింత బలపడుతుందని. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలంటే ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. కర్ణాటక తరహాలో కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే భారతదేశం మొత్తం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ కాంగ్రెస్ కిరణ్ కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు పున్న కైలాస నేత, చలమల కృష్ణారెడ్డి, రాపోలు జయప్రకాష్,లింగం యాదవ్, రాష్ట్ర అధికార ప్రతినిధి పాల్వాయి స్రవంతి, నల్లగొండ డిసిసి అధ్యక్షుడు శంకర్ నాయక్, ఆరు మండలాలకు కాంగ్రెస్ మండల అధ్యక్షులు సురిగి నరసింహ గౌడ్, బోయ దేవేందర్, కిష్టాపురం ఎంపిటిసి భీమనపల్లి సైదులు,తదితరులు పాల్గొన్నారు.

కల్లేపల్లి బంగారుమైసమ్మ గుడి పునర్‌ప్రతిష్ఠాపనకు శంకుస్థాపన

నవతెలంగాణ-దామరచర్ల



మండలం కల్లేపల్లి లో రూ 55 లక్షల వ్యయంతో బంగారుమైసమ్మ ఆలయ పునర్నిర్మాణం నిమిత్తం గురువారం ఎమ్మెల్యే భాస్కర్‌రావుతో కలిసి శాసన మండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోరిన కోర్కెలు తీర్చే బంగారు మైసమ్మ ఆలయానికి నిత్యం పెద్దఎత్తున భక్తులు వస్తున్నట్లు చెప్పారు.ఆంధ్రా ప్రాంతం నుండి కూడా పెద్దఎత్తున భక్తులు వస్తున్నారన్నారు.భక్తుల సౌకర్యార్థం అన్ని సౌకర్యాలతో గుడిని నిర్మిస్తున్నట్లు చెప్పారు.తన నిధుల నుండి రూ.25 లక్షలు ఆలయానికి మంజూరు చేస్తున్నామని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం కూడా ఆలయాల అభివృద్ధికి పెద్దపీట వేసిందన్నారు. ఇందులో భాగంగానే అర్చకులకు నెలకు 6 వేల గౌరవభృతి నుంచి నేడు రూ.10 వేలకు పెంచుకున్నామని తెలిపారు. ముమ్ముందు కూడా ఇలాగే మనందరి మద్దతుతో కేసీఆర్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకుంటే మరిన్ని సంక్షేమపథకాలు కొనసాగుతాయని తెలిపారు.అంతకు ముందు మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి , ఎమ్మెల్యే భాస్కర్‌రావులకు ఆలయ కమిటీ వారు పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికారు.ప్రత్యేక పూజల అనంతరం ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ట్రైకార్ చైర్మెన్ రామచందర్‌నాయక్, ఆగ్రో చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి, డీసీఎంఎస్ వైస్‌చైర్మెన్ నారాయణరెడ్డి, మిర్యాలగూడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ బైరం సంపత్,ఎంపీపీ ధీరావత్ నందిని రవితేజ, జెడ్పిటిసి అంగోతు లలిత హతీరాంనాయక్, మిర్యాలగూడ వ్యవసాయ మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ కుందూరు వీరకోటి రెడ్డి, , ఎంపిటిసి ధీరావత్ శారద పాచు నాయక్, ధీరావత్ వెంకటేశ్వర్లు, తోల్యనాయక్, చంద్రశేఖర్,తులసిదాస్‌నాయక్,మానానాయక్, ఆలయ చైర్మన్ ధీరావత్ భాష్య నాయక్, ఆలయ ఏవో కొండారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కోలాటంబృందాలకు చీరలు పంపిణీ

నవతెలంగాణ-చివ్వెంల

రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని నిర్వహించిన(జీజె ఆర్)కప్ -2023 గ్రామీణ క్రీడల్లో భాగంగా గెలుపొందిన కోలాటం బృందాలకు ఎస్ ఫౌండేషన్ చైర్మెన్ గుంటకండ్ల సునీత జగదీశ్‌రెడ్డి గురువారం మండలంలోని మొగ్గయ్యగూడెం,బీమ్లాతండా, చందుపట్ల గ్రామాల్లో కోలాటంలో పాల్గొన్న మహిళలకు చీరలు పంపిణీ చేసి మాట్లాడారు.జగదీష్‌రెడ్డిని సూర్యాపేట నియోజకవర్గ ప్రజలు మూడవసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమాలలో జెడ్పీటీసీ భూక్య సంజీవ్‌నాయక్, పి ఏ సి ఎస్ చైర్మన్ మారినేని సుధీర్ రావు, బి ఆర్ ఎస్ యువజన విభాగం మండల ఉపాధ్యక్షుడు భూక్య నాగునాయక్, సర్పంచులు భూక్య రాజ్యలక్ష్మి,ధరావత్ హేముడా,బోయిల కృష్ణ, గ్రామశాఖ అధ్యక్షులు శిగ ఉప్పలయ్య, భూక్య వెంకన్న, అమ్ము, ఉపసర్పంచ్ లు శివరాత్రి కృష్ణ, బిక్కు పాల్గొన్నారు.



అవార్డులు బాధ్యతలను పెంచుతాయి

నవతెలంగాణ-కోదాడరూరల్

అవార్డులు బాధ్యతలు పెంచుతాయని టీపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సీహెచ్.భిక్షం, రాష్ట్ర కౌన్సిలర్ రామనర్సయ్య అన్నారు.గురువారం పట్టణంలోని ఎమ్మెస్ కళాశాల ఆవరణలో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయలు అవార్డులు పొందిన టీపీటీఎఫ్ సంఘం బాధ్యులు కైలాసం వెంకటేశ్వర్లు ,షేక్ అజీజ్ ,బడుగుల సైదులను సంఘ పక్షాన ఘనంగా సన్మానించి వారు మాట్లాడారు. ప్రభుత్వ విద్యా రంగ పరిరక్షణలో తమసంఘం అగ్రస్థానంలో ఉందన్నారు.ఈ కార్యక్రమంలో గణపవరం కాంప్లెక్స్ హెచ్ఎం జి.రాజు, టీపీటీఎఫ్ సంఘం సీనియర్ నాయకులు, విశ్రాంతఉపాధ్యాయులు జేఆర్కే.మూర్తి,డి స్వామి, పోటు నరసింహారావు, పద్మావతి, డివిజన్ టి పి టి ఎఫ్ సంఘ బాధ్యులు హనుమంతరావు,శ్రీనివాసరావు, సత్యనారాయణ, పీవీ శ్రీనివాసరావు,సతీష్, విజయ్, సత్యనారాయణ, రాజమహేంద్ర, ఉమామహేశ్వరరావు, పాల్గొన్నారు.

సాయుధపోరాట వారోత్సవాలను జయప్రదం చేయండి

నవతెలంగాణ-తిరుమలగిరి

ఈనెల 11 నుండి 17 వరకు నిర్వహించనున్న రైతాంగసాయుధపోరాట వారోత్సవాలను జయప్రదం చేయాలని సీపీఐ నియోజకవర్గ ఇన్చార్జి ఎల్లాంల యాదగిరి కోరారు.గురువారం మండలకేంద్రంలో ఆ పార్టీ మండల సమితి సమావేశం కనుకు అశోక్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండలకార్యదర్శి తిప్పిరాలశ్రీకాంత్, ఎండీ.ఎక్బాల్, కనుకుఅశోక్, మల్లయ్య, నాగులగని,ఎండీ ఫయాజ్, సుంచుసత్తయ్య,వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ మహిళా పట్టణ కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

మిర్యాలగూడ పట్టణంలోని వార్డుల వారీగా మహిళా కమిటీని గురువారం స్థానిక కాంగ్రెస్ కార్యాలయంలో గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఎన్నికైన వారికి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షురాలు మంద పద్మ నియామక పత్రం అందజేశారు. అనంతరం బీఆర్ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరగా ఆమె పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించి మాట్లాడారు.పార్టీ అధికారంలోకి వస్తే వంట గ్యాస్ 500 రూపాయలకు ఇవ్వడం జరుగుతుందని, రైతుబీమా రూ.ఐదు లక్షలు, పేదలకు ఇందిరమ్మ ఇండ్లు వంటి అనేక పథకాలు ప్రవేశపెట్టి అమలు చేయడం జరుగుతుందని అన్నారు. రాష్ట్రంలో పార్టీ అధికారంలోకి రావడానికి కార్యకర్తలు సైనికుల్లా కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎడవల్లి రేణుక, లక్ష్మీ, జ్యోతి, విజయలక్ష్మి, అంజమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఎల్ఓసీ చెక్కు అందజేత

నవతెలంగాణ-మాడుగులపల్లి

మండలంలోని ఇసుకబాయిగూడెం గ్రామానికి చెందిన ఎం.వెంకటమ్మ భర్త రాంరెడ్డి కొద్ది కాలంగా ఆరోగ్యరీత్యా ఇబ్బంది పడుతూ నిమ్స్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ మండల అధ్యక్షులు పాలుట్ల బాబయ్య,రాష్ట్ర నాయకులు నిమ్మల నవీన్‌రెడ్డి ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు దృష్టికి తీసుకువెళ్లడంతో వెంటనే స్పందించి ఆమె ఖర్చులకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా హాస్పిటల్ బిల్లు రూ.10 లక్షల ఎల్ఓసీ చెక్కును అందజేశారు.దీంతో వారి కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు.

జిల్లా ఏర్పాటు ఉద్యమ రూపకల్పనకు సమాయత్తం

నవతెలంగాణ-మిర్యాలగూడరూరల్

సాగర్-మిర్యాలగూడ జిల్లా ఏర్పాటు ఉద్యమానికి రూపకల్పన చేస్తామని జిల్లా సాధన సమితి నాయకులు తెలిపారు.గురువారం స్థానికంగా జరిగిన కుల సంఘాలు, ఉద్యోగ, జర్నలిస్టు సంఘాలతో సాధన సమితి నాయకులతో మాట్లాడారు.ఈనెల 9న మధ్యాహ్నం 3 గంటలకు మిర్యాలగూడ ఎన్ఎస్పీ అతిథిగృహంలో విస్తృతస్థాయి సమావేశం నిర్వహించి అన్ని వర్గాల ప్రజలతో చర్చించి కార్యాచరణ ప్రకటించనున్నట్టు తెలిపారు.జిల్లా ఏర్పాటు అవశ్యకతను అందరికీ వివరించి పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొనేలా చేస్తామని చెప్పారు.సమావేశానికి అన్ని పార్టీల నాయకులు,అనుబంధ సంఘం, విద్యార్థి, యువజన, మహిళ, కుల, వ్యాపారసంఘాల నాయకుల పెద్దసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ సమావేశంలో డాక్టర్‌రాజు, మాలోత్ దశరథనాయక్, కోలసైదులు, జయరాజ్, హమీద్, అస్లాం, సైదులు,నాగాచారి, రమేశ్‌బాబు, నాగభూషణం, ప్రభాకర్ పాల్గొన్నారు.

విద్యార్థినుల కుటుంబాలను ఆదుకోవాలి

మిర్యాలగూడ:ఇటీవల నల్గొండలో ఆత్మహత్య చేసుకున్న విద్యార్థినుల కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటువెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు.గురువారం అంబేద్కర్ విగ్రహం వద్ద మహిళాసమితి ఆధ్వర్యంలో నిరసన తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల ఆత్మహత్య కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని కోరారు.మహిళలకు రక్షణ కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సమైక్య అధ్యక్షురాలు దాసర్ల దుర్గమ్మ మండల కార్యదర్శి సయ్యద్, మహిళా సమైక్య కార్యదర్శి ఎస్ కే షమీం, సైదమ్మ, పద్మ, వలపట్ల వెంకన్న, కోటమ్మ, అజ్గర్ అలీ, సత్తార్, రాములు, వెంకన్న, జానయ్య పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు సన్మానం

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ లైయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం రాత్రి స్థానిక ఐశ్వర్య సాయి కళ్యాణ మండపంలో ఉత్తమ ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు ఉప్పల వెంకటరమణ, జోన్ చైర్మన్ రావిరాల అశోక్, డాక్టర్ వీరబ్రహ్మం, లైన్స్ క్లబ్ కోశాధికారి ఓరాకాంతం నారాయణరెడ్డి, ఉపాధ్యక్షుడు నెమరుగోమ్ముల సూర్యచంద్రరావు, దైద రవీందర్, నవ్య క్లబ్ అధ్యక్షురాలు కందాల శోభా రెడ్డి, కార్యదర్శి నెమరుగొమ్ముల రమాదేవి, డిస్టిక్ కమిటీ చైర్మన్ నెమరుగోమ్ముల రామ్మోహన్ రావు, దేవర్శెట్టి పెద్ద శ్రీనివాసులు, తక్కల్లపల్లి ప్రభాకర్‌రావు, గోలి మంజుల ఎం రమ, పిల్లల మరి సునీత, సన్మాన గ్రహీత ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సరిహద్దు రాష్ట్రాల పోలీస్ అధికారులతో ప్రత్యేక సమావేశం

నవతెలంగాణ-దామరచర్ల



ఎన్నికల నియమావళి పరిరక్షణ ధ్యేయంగా బార్డర్ పోలీస్ అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా స్పి కె.అపూర్వ రావు కోరారు.తెలంగాణ రాష్ట్రంలో రాబోయే శాసనసభ ఎన్నికల సందర్భంగా అంతర్రాష్ట్ర సరిహద్దు పోలీసు అధికారులతో వాడపల్లి ఇండియన్ సిమెంట్ ఫ్యాక్టరీ కాన్ఫరెన్స్‌హాలులో గురువారం నిర్వహించిన సమన్వయ సమావేశంలో ఆమె మాట్లాడారు. ఎన్నికల సమయంలో అసాంఘిక చర్యలు, అసాంఘిక కార్యకలాపాలు, అక్రమ రవాణాను, ప్రలోబాలను నిరోధిస్తూ ఓటర్లు ప్రశాంత వాతావరణంలో ఓటు వేయడం కోసం స్వేచ్ఛను కల్పించడానికి, రక్షణ కల్పించడం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. అనుకూల, ప్రతికూల పరిస్థితులన్నింటిని అధిగమించడం కోసం అత్యంత అప్రమత్తంగా, ప్రణాళిక ప్రకారం పని చేయాలని సూచించారు. దీనికోసం సరిహద్దుల్లో పటిష్ట నిఘా ఉంచడం, సరిహద్దు అధికారులు ఒకరికొకరు పరస్పరం సమచారాన్ని చేరవేసుకుంటూ ముందుకు సాగాలని తెలిపారు. అంతరాష్ట్ర, అంతర్ జిల్లా పోలీస్ ప్రవేశ , నిష్క్రమణ మార్గాలలో 24/7 చెక్ పోస్టులను ఏర్పాటు చేసి పకడ్బందీగా తనిఖీలు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని, సరిహద్దు ప్రాంతాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఎలక్షన్ల ముందు ఆ సమయంలో మద్యం, నగదు సరఫరా నియంత్రణ కొరకు చేపట్టాల్సిన చర్యల గురించి, గంజాయి మరియు ఇతర మాదకద్రవ్యాల రవాణా నియంత్రణకు ప్రత్యేకనిఘా ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. పాత దొంగలు, నేరస్తుల సంచారం కట్టడి, ఇంటలిజెన్స్ సమాచారం పంచుకోవడం, ఎన్నికల నియమావళి అమలులో ముఖ్యమైన విషయాలు ఇరు రాష్ట్రల పోలీసులు పరస్పరం సమాచార వ్యవస్థను సమన్వయంతో ఎన్నికలు సాఫీగా సాగాల చూడాలని అన్నారు. ఈ సమావేశం నందు చర్చించి ఎజెండా అమలుకు కావాల్సిన ప్రణాళికను పరిశీలించారు.ఈ సమావేశంలో సూర్యాపేట ఎస్పీరాజేంద్రప్రసాద్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం , పలనాడు జిల్లా వై.రవిశంకర్‌రెడ్డి, మిర్యాలగూడ డీఎస్పీ వెంకటగిరి, కోదాడ డీఎస్పి ప్రకాష్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సత్తనపల్లి డీఎస్పీ ఆదినారాయణ, గురజాల డీఎస్పీ వల్లపురాజు, సంబంధిత సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు, ఎస్సైలు మొత్తం 32 మంది అధికారులు పాల్గొన్నారు.

మేమెంతో- మకంత వాటా దక్కాల్సిందే

నవతెలంగాణ-మిర్యాలగూడ

ఈ నెల 10న హైదరాబాద్‌లో సరూర్‌నగర్ గ్రౌండ్‌లో జరిగే బీసీల సింహగర్జనను విజయవంతం చేయాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ కోరారు.గురువారం స్థానిక బీసీ గురుకుల కళాశాలలో సమా వేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక న్యాయం - సబండ వర్గాలకు రాజ్యాధికారమే లక్ష్యంగా ఈ నెల 10 వ తారీకు హైదరా బాదులో జరిగే బీసీల సింహగర్జన నిర్వహిస్తున్నామని తెలిపారు.అరశాతం, ఐదు శాతం లేని కులాలకు అధిక టికెట్లు కేటాయిస్తూ, ఈ రాష్ట్రంలో సామాజిక న్యాయాన్ని బొంద పెడుతున్నటువంటి రాజకీయ పార్టీల భరతం పట్టాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో శివ, వంశీ, బాలాజీ, సందీప్,శివ విష్ణు, గణేష్, శ్రవణ్, నవీన్, సిద్దు, గోపి, వెంకటేష్, పరమేష్, రవితేజ, నాగార్జున, కృష్ణ, సంజీవ్, సతీష్ పాల్గొన్నారు.

నానీల తీరాన పుస్తకం ఆవిష్కరణ

నవతెలంగాణ-దేవరకొండ

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం దేవరకొండ భవనంలో గురువారం నక్క లహరిభగవాన్ రచించిన నానీల తీరాన పుస్తకాన్ని ఆసంఘం సీనియర్ సభ్యులు అలంపల్లి గురునాదం ఆవిష్కరించారు. చరణయోగ్యంగా ఉన్నాయన్నారు . ఈ కార్యక్రమంలో కార్యదర్శి అంకం చంద్రమౌళి, కోశాధికారి పంగనూరు లింగయ్య, జిల్లా కార్యదర్శి కంచర్ల నారాయణరెడ్డి, సహాఅధ్యక్షులు గంగిడి దామోదర్‌రెడ్డి, ఆకులపల్లి ఐజాక్,నక్క వెంకటేష్,మహమ్మద్ యూసుఫ్ షరీఫ్, ముసిని వీరయ్య, అంకూరి సుగుణయ్య, సభ్యులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ- చిట్యాల టౌన్

కర్రే లింగస్వామి ఆరోగ్యరీత్యాబాగా లేనందున చిట్యాల లోని రవి జూనియర్ కళాశాలలో తనతో ఇంటర్మీడియట్ చదివిన మిత్రులందరి సహాయంతో గురువారం 50 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి ఎద్దుల పూరి కృష్ణ, ఎండి సయ్యద్, కోనేటి కృష్ణ ,నిమ్మన గొటి, శివశంకర్ శంకర్, కొంగర రంజిత్ పాల్గొన్నారు.

మూసీ ప్రాజెక్టు 5గేట్ల ద్వారా నీటి విడుదల

నవతెలంగాణ- కేతపల్లి

మూసి ప్రాజెక్టుకు ఎగువ ప్రాంతాల నుంచి భారీగా వరద నీరు వచ్చే చేరడంతో గురువారంఅధికారులు ప్రాజెక్టు 5 క్రస్ట్ గేట్ల ద్వారా 10,071.01 క్యూసెక్కుల వరద నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రాజెక్ట్ 5 గేట్లు 3,4,7,8,10 లను ఒక్కో గేటును మూడు అడుగుల ఎత్తు మేర ఎత్తి దిగువ మూసిలోకి నీటిని విడుదల చేస్తున్నారు. ఎగువ ప్రాంతాల నుంచి 11,507.52 క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతుందని అధికారులు తెలిపారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 645 అడుగులు కాగా ప్రస్తుత నీటిమట్టం 643.52 అడుగుల వద్ద స్థిరంగా ఉంది.నీటి నిలువ సామర్థ్యం 4.46 టీఎంసీలు కాగా ప్రస్తుతం 4.077 టీఎంసీల నీరు వచ్చి చేరింది. ప్రాజెక్టు కుడి ఎడమ కాలువల ద్వారా 336 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టు పూర్తి స్థాయిలో నిండడంతో పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నామని డ్యామ్ ఇంజనీర్లు ఉదయ్ కుమార్, మమత, స్వప్నలు చెప్పారు. దిగువ మూసి పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నీటి పారుదల శాఖ అధికారులు తెలిపారు.

బీసీల సింహగర్జనను జయప్రదం చేయండి

నవతెలంగాణ-మునుగోడు

ఈనెల 10న హైదరాబాద్ సరూర్నగర్ స్టేడియంలో జరిగే బీసీల సింహగర్జన కు వేలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని మునుగోడు సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు గుంటూరు వెంకటాచారి కోరారు గురువారం మండల కేంద్రంలో బీసీల సింహ గర్జన గోడపత్రాలను ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని రాజకీయ పార్టీలు అసెంబ్లీలో బీసీలకు 60 శాతం టికెట్లు కేటాయించాలన్నారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం నాయకులు గురిజ నరసింహ,డాక్టర్ తోట నరసింహాచారి, ఈదులకంటి కైలాసం, గుర్జా నరసింహ , అనగంటి కృష్ణ,పంతంగి మల్లయ్య, సురిగి నర్సింహ, నందిపాటి రమేష్,నందిపాటి లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

చండూరు : ఈ నెల 10న హైదరాబాదులో జరిగే బీసీల సింహగర్జన గోడపత్రికలను గురువారం బీసీ సంఘ నాయకులు గట్టుప్పల లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ యువజన సంఘం సంఘం మునుగోడు నియోజకవర్గం అధ్యక్షులు కార్తీక్ గౌడ్ మాట్లాడుతూ సామాజిక న్యాయం - సబండ వర్గాలకు రాజ్యాధికారమే లక్ష్యంగా ఈ నెల 10 న హైదరాబాదులో జరిగే బీసీల సింహగర్జన నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ యువజన సంఘం, పెద్దగోని నరేందర్ గౌడ్,మామిడాల మోజేశ్, బీసీ యువజన సంఘం చండూరు మండలాధ్యక్షుడు మామిడి రాజు, చండూర్ టౌన్ అధ్యక్షుడు మధు,చిలివేరు వేణు,పెద్దగోని రాఘవేంద్ర, బీసీ యువజన సంఘం నారాయణపూర్ మండల అధ్యక్షుడు కొప్పు రామకృష్ణ , బిసి సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి బోల్లపల్లి లక్ష్మణ్ ,వావిల్ల ఉపేందర్,గుర్రం ప్రదీప్ కుమార్,బీమగాని సాయి,పెద్దగోని శేఖర్,మామిడి శ్రీను,పాల్గొన్నారు.

పోషకాల లోపాన్ని నివారించేందుకు పీడీఎస్ ద్వారా ఫోర్టిఫైడ్ బియ్యం

- **బీఎస్‌సీ నల్లగొండ మేనేజర్ గోవర్ధన్**

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

పోషకాలలోపాన్ని నివారించేందుకు పీడీఎఫ్ ద్వారా పోర్టీ ఫైడ్ బియ్యం పంపిణీ చేస్తున్నట్టు బీఎస్‌సీ డిపో మేనేజర్ గోవర్ధన్ తెలిపారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఎఫ్‌సీఐ గోదాంలో అవుట్ రిచ్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎఫ్‌సీఐ కార్యకలాపాలను పౌరులలో ప్రచారం చేసేందుకు ఈ తరహా ఔట్‌రీచ్ కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా బియ్యం సేకరణ, నిల్వ తదితర విషయాలలో ఎఫ్సీఐ ద్వారా అవలంబిస్తున్న వివిధ ఉత్తమ పద్ధతుల గురించి మీడియాకు వివరించారు. ఎఫ్ సి ఎల్ డిపో ఆన్‌లైన్ సిస్టమ్ రోజువారీ కార్యకలాపాలలో పారదర్శకత, ఖచ్చితత్వాన్ని ప్రోత్సహించడానికి అమలు చేయబడుతోంది పేర్కొన్నారు. జనవరి నుండి నేటి వరకు 1,00,756 మెట్రిక్ టన్నుల బలవర్ధక బియ్యాన్ని సేకరించి నల్గొండ డివిజన్ అద్భుతమైన పనితీరును కనబరుస్తోందని అన్నారు. 1,38,372 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని దేశంలోని వివిధ ప్రాంతాలకు అక్కడి ప్రజల అవసరాలను తీర్చడానికి పంపుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, జయ కుమార్, భవిత్, పి ఆర్ ఓ సతీష్ రెడ్డి, దిలీప్, రాఘవేంద్ర, వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు.

పూడ్చిన శవానికి పోస్టుమార్టం

నవతెలంగాణ-నల్గొండకలెక్టరేట్

పూడ్చిన శవానికి పోస్టుమార్టం నిర్వహించిన సంఘటన బుధవారం నల్లగొండ జిల్లా కేంద్రంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే జిల్లా కేంద్రంలోని విటల్ ఆసుపత్రి డాక్టర్ విటల్ బాబు నిర్లక్ష్యంతో తమ కూతురు కట్ట సాయి శివ భవాని (17) మృతి చెందిందని తల్లిదండ్రులు ఆరోపిస్తూ గత సోమవారం ప్రజావాణిలో కలెక్టర్ కు ఫిర్యాదు చేయగా పోస్టుమార్టానికి ఆదేశించారు. నల్లగొండ తాసిల్దార్, ఫోరెన్సిక్ మెడికల్ డిపార్ట్మెంట్ హెచ్ ఓ డి లు, పోలీసుల సమక్షంలో శవాన్ని బయటికి తీసి పంచదామా చేసి పోస్టుమార్టం నిర్వహించారు. అనంతరం శాంపిల్స్ తీసి ఫోరెన్సిక్ ల్యాబ్ కు పంపించారు.

బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఆడబిడ్డలకు రక్షణ కరువైంది

నవతెలంగాణ-మునుగోడు

బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆడబిడ్డలకు రక్షణ కరువైందని యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నక్క వెంకన్న యాదవ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న విద్యార్థుల చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంస్టాగ్రామ్ లో ఫొటోలతో మార్ఫింగ్ చేసి విద్యార్థులను వేధింపులకు గురిచేసిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో మండలం కమిటీ నాయకులు సింగబోని నరసింహ, నకరికంటి అశోక్, గ్రామస్థాయి యూత్ అధ్యక్షులు బాల మహేష్ ,కట్ట పవన్, యూత్ కాంగ్రెస్ నాయకులు జాల రాజశేఖర్ , ఈధగోని అశోక్,ఈధగోని నవీన్, తదితరులు పాల్గొన్నారు.